ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 09, డిసెంబర్ 2025 16 పేజీలు



సారపాకలో చందునాయక్

# గెలుపు ఖాయం!

బీఆర్టీయూ అధ్యక్షుడు శంకర్ రెడ్డి సంపూర్ణ మద్దతు

స్వర్గీయ ధారావత్ రాజు నాయక్ బాటలోనే ప్రజా సేవ

సారపాక అభివృద్ధికి చందునాయక్ అవసరం

ఐటీసీ కార్మికుల అండతో విజయపథంలో చందు నాయక్

8వ పేజీలో...



# సైబర్ క్రిమినల్ పోట్రు ప్రవీణ్ అసలు కథ

# వేరే లెవెల్..!

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

రోజురోజుకు సస్పెన్స్ థ్రిల్లర్ ను తలపిస్తోంది సైబర్ క్రిమినల్ పోటోసైబర్ క్రిమినల్ పోట్రూ ప్రవీణ్ ప్రవీణ్ కథ. యూకే లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం పేరుతో అక్కడ అంది వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ తో నకిలీ మెయిల్స్ పంపి బ్యాంక్ ఖాతాలను ఎలా కొల్లగొట్టాలో అవపోసన పట్టాడు. 2018 లో ఇండియా తిరిగి వచ్చిన సదరు ప్రవీణ్ హైటెక్ సిటీ మాదాపూర్ లో రైట్జ్ సొల్యూషన్ ల పేరుతో కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఇక్కడి నుంచి ఆస్ట్రేలియన్ సిటిజన్స్ కు నకిలీ ఈమెయిల్స్ ను పంపి వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయడంలో సిద్ధహస్తుడిగా మారాడు. 2018 నుంచి ఈ సైబర్ దందా నిరాటంకంగా కొనసాగుతూ తాజాగా ఈడి ఎంట్రీ తో బట్టబయలైంది.

తమ బంధువులు, అనుచరుల ఖాతాల్లో భారీగా లావాదేవీలు జరపడంతో ఇప్పుడు తీగలాగే పనిలో పడ్డారు పోలీస్, ఈడీ అధికారులు. రూ.100 కోట్ల మేర సైబర్ స్కాంకు పాల్ప డిన ఘటనలో ప్రధాన సూత్రధారి కల్లూరు మండ లం యర్రబోయినపల్లికి చెందిన పోట్రు ప్రవీణ్ ఆం ధ్రప్రదేశ్లోని అధికారపార్టీ

యూకే లో నేర్చుకుని ఇండియాలో చక్రం తిప్పాడు.

కాల్ సెంటర్ పేరుతో సాఫ్ట్ వేర్ కంపెనీ అంటూ కలరింగ్

100 కోట్ల పైచిలుకు ఆస్ట్రేలియన్స్ నుంచి కొట్టేసి పలువురి ఖాతాల్లో జమ

హైదరాబాదులో హవాలా, సినిమా నిర్మాణ రంగాల్లో పెట్టుబడులు

ఖమ్మంలోనూ బినామీల పేరుతో భారీగా రియల్ ఎస్టేట్ వ్యాపారం

ఆంధ్రాలో అధికార పార్టీ, తెలంగాణలో ప్రతిపక్ష పార్టీ పెద్దల అండ దండ

పోట్రూ ప్రవీణ్ కోసం తీవ్ర గాలింపు చేపట్టిన ఎస్ఓటి పోలీసులు



2వ పేజీలో...



2వ పేజీలో...

# గంజాయి మాఫియాకు భద్రాచలం పోలీసుల చెక్!

అశోక్ లేల్యాండ్లోని లోడు బట్టబయలు

ఛేదించిన డ్రగ్ రాకెట్..

రూ.1.11 కోట్ల గంజాయి సీజ్

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

భద్రాచలం ప్రభాతవార్త డిసెంబర్ 07

గోదావరి బేసిన్‌లో గంజాయి రవాణా చేస్తున్న మాఫియాకు భద్రాచలం పోలీసులు గట్టి చెక్ పెట్టారు. సోమవారం కూనవరం రోడ్ లో వాహన తనిఖీల్లో భారీగా ప్రభుత్వ నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకోవడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే .. ఇటీవల జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన సీలేరు ప్రాంతాల నుండి సుమారు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో వస్తున్న లైలాండ్ వాహనంలోని వ్యక్తులు పోలీసులను గమనించి వాహనాన్ని వినతిప్పుకొని పరారీ కావడానికి ప్రయత్నించారు. ఇట్టి వాహనాన్ని గమనించిన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వెంబడించి వాహనాన్ని వాహనంలో ఉన్న వ్యక్తులను



2వ పేజీలో...

# స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రిటర్నింగ్ అధికారులు విధులు పకడ్బందీగా నిర్వహించాలి

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

ఖమ్మం డిసెంబర్08, ప్రభాతవార్త

ఎన్నికల నియమావళి ఖచ్చితంగా పాటిస్తూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ..డిసెంబర్ 11, 14, 17న మూడు

## సైబర్ క్రిమినల్ పోట్రు ప్రవీణ్ అసలు కథ వేరే లెవెల్.!

**(మొదటి పేజీ తరువాయి..)**

నేతల అండ దండలు అందిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. హైదరా బాద్ ఎస్ఓటీ పోలీసులు తీగలాగితే డొంక కదిలిన చందంగా ఈ ఘటనలో రోజుకో పేరు తెరపైకి వస్తుంది. ఆస్ట్రేలియా దేశస్తులకు నకిలీ ఈమె యిల్స్ ద్వారా మెసేజ్ లు పంపించి వారి కంప్యూ టర్లను హాక్ చేసి ఖాతా నగదును దోచుకున్న సైబర్ క్రైం ముఠా ఆ డబ్బును పోట్రు ప్రవీణ్ కు సన్నిహి తంగా ఉండే వ్యక్తుల ఖాతాల్లో మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సత్తు పల్లి నియోజకవర్గంలో ప్రవీణ్ కు సన్నిహితమైన వ్యక్తుల కదలికలపై నిఘా పెంచడంతో ఎవరిని ఎప్పుడు అదుపులోకి తీసుకుంటారోనన్న చర్చ ఇప్పుడు తాజాగా సాగుతోంది.వేంసూరు మండలంలోని ముగ్గురు ఇళ్లలో హైదరా బాద్ ఎస్ఓటీ పోలీసులు గత మూడు రోజుల క్రితం తనిఖీ లు నిర్వహించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన టి. పవన కుమార్ను అదుపులోకి తీసుకున్నారని, ఇదే మండలానికి చెం దిన యర్రగుంటపాడు, వేంసూరుకు చెందిన ఇద్దరు తప్పించుకున్నారని సమాచారం తెలిసింది వేంసూరు మండలం లింగపాలెంకు చెందిన మోరంపూడిచెన్నకేశవరావు అనుచరులుగా చలామణి అవు తున్న కొందరి ఖాతాల్లోకి భారీ నగదు జమ చేసి, ఆతర్వాత ఇతర ఖాతాల్లో మళ్లించారనే సమాచారం తో పోలీసులు విచారణ చేపడుతున్నారు.రాష్ట్రంలో సైబర్ క్రైం, క్రిప్టో కరెన్సీ, క్రికెట్ బెట్టింగ్ దందాలకు ప్రవీణ్ ముఠా భారీగా పాల్పడినట్లు తెలుస్తోంది.జరిగింది. గతేడాది కల్లూరు మండలానికి చెందివ్యక్తులపై ఏన్కూరు మండలానికి చెందిన ఒకరు ఖమ్మం పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి అధికార పార్టీనేతలను ఆశ్రయించి బయటపడినట్లుసమాచారం. ఇప్పుడు రూ. కోట్ల విలువైన సైబర్ క్రైంలో కల్లూరు మండలం యర్రబోయినపల్లికి చెందిన పోట్రు ప్రవీణ్, పోట్రు ప్రకాష్, లింగాలకు చెందిన ఏపూరి గణేష్, వేంసూరు మండలం లింగపాలెంకు చెందిన మోరంపూడి చెన్నకేశవరావు ఉన్నట్లుతెలియడం చర్చనీయాంశంగా మారింది. కాగా,కల్లూరు మండలం యర్రబోయినపల్లి సర్పంచ్‌స్థానానికి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా పోట్రుప్రవీణ్ తండ్రి శ్రీనివాసరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేయడం విశేషం.

**హైదరాబాదులో హవాలా, సినిమా నిర్మాణ రంగాల్లో పెట్టుబడులు**

సైబర్ క్రైమ్ తో భారీగా ఆస్ట్రేలియన్స్ డబ్బు కొట్టేసిన ప్రవీణ్ హవాలా, క్రిప్టో కరెన్సీ, క్రికెట్ బెట్టింగ్ లతోపాటు తాను ఓ బ్యానర్ ఏర్పాటు చేసుకొని సినిమా నిర్మాణ రంగంలోనూ భారీ పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా నడిచిన సైబర్ క్రైమ్ దందాలో 100 కోట్ల మీద లావాదేవీలు నడిపిన ప్రవీణ్ ఆంధ్రాలో అధికార పార్టీతో, తెలంగాణలో ప్రతిపక్ష పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. గత అధికార పార్టీ నేతలను ఎమ్మెల్సీ సైతం కోరాడని, భారీగా ఆ పార్టీ కి ఫండ్ కూడా ఇచ్చినట్లు తీవ్ర చర్చ సాగుతోంది.

**ఖమ్మం రియల్ ఎస్టేట్లోనూ భారీ పెట్టుబడులు**

కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి కి చెందిన ప్రవీణ్ ఖమ్మంలోని తన సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులతో కలిసి ఖమ్మంలోనూ భారీ రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. 100 కోట్ల సైబర్ స్కామ్ లో హవాలా, సినిమా నిర్మాణరంగం, క్రికెట్ బెట్టింగ్, రియల్ ఎస్టేట్లో బినామీ పెట్టుబడులు పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. మరో పక్క ఇతను అదుపులోకి తీసుకునేందుకు హైదరాబాద్ ఎస్ఓటి పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

## గంజాయి మాఫియాకు భద్రాచలం పోలీసుల చెక్!

**(మొదటి పేజీ తరువాయి..)**

అదుపులోకి తీసుకొని వాహనాన్ని సమీపం లోని ఆర్టీవో కార్యాలయంకు తరలించి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన పోలీసులకు మైండ్ బ్లాక్ అయ్యే ఘటన చోటు చేసుకుంది. సినీ పక్కిలో వాహనం ట్రక్కు మొత్తం కొబ్బరి పీచుతో నింపి క్రింద ప్రభుత్వ నిషేధిత గంజాయి 110 ప్యాకెట్లను స్వాధీన పరచుకున్నారు. పట్టుబడిన గంజాయి బరువు 222.966 కిలోలు కలిగి ఉన్నదని వీటి విలువ బహిరంగ మార్కెట్లో రూ.1,11,48,300లు ఉంటుందని తెలియజేశారు. ప్రతిఘటనపై పోలీసులు పంచనామా పూర్తి చేసి స్వాధీనం చేసుకున్నారు. కాగా సోమవారం మధ్యాహ్నం ఇందుకు సంబంధించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. ఈ గంజాయి సరఫరా లో పాల్గొంటున్న వారి పైన సహకరిస్తున్న దర్యాప్తు నిర్వహించి గంజాయి స్మగ్లర్ల ఆట కట్టిస్తామని హెచ్చరించారు. నిషేధిత గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులు కూరపాటి బుచ్చయ్య అలియాస్ మణి (హోటల్ వ్యాపారి మోతుగూడెం, చింతూరు మండలం, ఏపీ) కలుముల రమేష్ (చొప్పుమామిడి, చింతూరు మండలం, ఏపీ)) షేక్ షఫివుద్దిన్ అలియాస్ అబ్దుల్ జాఫర్, (డ్రైవర్,టోలి చౌక్, హైదరాబాద్, మహమ్మద్ మోసిన్ (కూలీ, సాలార్జంగ్ కాలనీ, హైదరాబాద్)లుగా తెలియ జేశారు. ముద్దాయిలను అరెస్టు చేసి కేసు నమో దు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయిని, నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సతీష్, సీసీఎస్ టీం, ఈ కేసు విచారణాధికారి సీఐ ఎం.నాగరాజు, సిబ్బందిలను, అదేవిధంగా కేసు పర్యవేక్షణ అధికారి అయిన ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌ను ఎస్పి రోహిత్‌రాజు అభినందించారు.

## స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, రాబోయే 8 రోజులు ముందస్తు ప్రణాళికతో సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు సంబంధిత మండలంలో రిపోర్ట్ చేయని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు రిటర్నింగ్ అధికారులు సకాలంలో హాజరు కావాలని అన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ బృందాలు ఏర్పాటు చేశామని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్దకు సకాలంలో పోలింగ్ బృందాలు చేరుకోవడంతో పాటు సంబంధిత రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రిజర్వు పోలింగ్ బృందాలు తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. పోలింగ్ నాడు పూర్తి స్థాయిలో రిజర్వ్ బృందాలు డిఆర్సి లో అందుబాటు లో ఉండాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు విశాలంగా ఏర్పాటు చేయాలని, అక్కడ సిబ్బంది భోజన ఏర్పాట్లు ప్రత్యేకంగా చేయాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన టాయిలెట్స్, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. 174 పోలింగ్ లోకేషన్ లో 992 పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ఏర్పాట్లు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా చిన్న, చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వారికి ఓటు హక్కు ఉన్న మండల ఎంపిడిఓ కార్యాలయాలకు వెళ్ళి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలని, ఈ పోస్టల్ బ్యాలెట్ లను సంబంధిత గ్రామాలకు పంపే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలు సిద్ధం చేశామని, వీటిని సరైన సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అవసరమైన మేర అందుబాటులో ఉండేలా మండల స్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో ఉల్లంఘనలు జరగకుండా చూడాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి. బృందాలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థానిక పోలీస్ అధికారులతో తహసిల్దార్ సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర బడ్జెట్ మొదటి దశ ఎంపిడిఓ లకు విడుదల చేశామనిఅన్నారు. ఎన్నికల సిబ్బంది టిఎ, డీఏ, భోజన ఖర్చులకు అవసరమైన నిధులు విడుదల చేశామని ఎక్కడ కూడా సిబ్బంది నుంచి ఫిర్యాదు రావడానికి వీలు లేదని, ఎన్నికల సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని వినతి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

ఎస్ఎఫ సి విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం విద్యార్థులతో కలిసి కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రంకు పరిపాలన భవనంలోనీ రిజిస్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సెల్ఫ్ ఫైనాన్స్ విద్యార్థులు గత నెలరోజుల నుండి బయటఉంటూ వారి సొంతడబ్బులతో కాలం గడుపుతున్నారన్నారు. యూనివర్సిటీ హాస్టల్ అకౌంట్‌కి డబ్బులు హాస్టల్‌వసతి కోసం ఒక విద్యార్థి పదివేల నుండి 12వేల వరకు సెండ్ చేశారన్నారు. గతంలో ఈ విషయంపై వీసీ కి కూడా వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.




## రక్షణతో కూడిన ఉత్పత్తి ముఖ్యం..

### పని స్థలంలో అప్రమత్తంగా ఉండాలి

### మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8**

ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలని, పని ప్రదేశాల్లో రక్షణ ముఖ్యమని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. అయన సోమవారం మణుగూరు ఏరియా మణుగూరు ఓసి లో నిర్వహించిన 56వ రక్షణ పక్షోత్స వాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రక్షణ ప్రమాణాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాలు అందుకోవాల్సి న అవసరం ఉందన్నారు. సేఫ్టీ మెనిజ్మెంట్ ప్లాన్ (ఎస్ఏపీ), స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజరీ (ఎస్వోపి) కచ్చితంగా అనుసరిస్తూ ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించే అలవాటును అభివృద్ధి చేసుకోవాలన్నారు. పని స్థలంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు అనంతరం రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ (జిఎం క్వాలిటీ మేనేజ్మెంట్) జేవి రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పని సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. క్రమశిక్షణ ప్రాణ రక్షణకు అత్యంత అవసరమన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కళాకారులు ప్రదర్శించిన రక్షణ చైతన్య నాటిక అందర్నీ ఎంతగానో ఆలోచిం పజేయగా పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు కళాకారులకు బహుమతులను అందజేసి ఘనంగా సన్మానించారు. తొలుత రక్షణ తనిఖీ బృందం ఆధ్వర్యంలో పని ప్రదేశాలతో పాటు రోడ్లు డంప్ యార్డులు, బంకర్లు, వర్క్ షాప్ లు, లైటింగ్ వ్యవస్థ, ఓబి కంపెనీ ప్రాంతాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం వంట అంశాలను పరిశీలించారు. ఏజీఎం ( ఐఈడి) సిహెచ్ రాంబాబు, ఏరియా ఎస్వో టూ జీఎం బి. శ్రీనివాసచారి, మణుగూరు ఓసి పిఓ ఈ. శ్రీనివాస్ డిజిఎం (పర్స నల్) ఎస్.రమేష్, రక్షణ బృందం సభ్యులు జాకీర్ హుస్సేన్, కెవిఆర్ ప్రకాష్,డి.వెంకటేశ్వర్లు టీ సత్యనారాయణ, టి సురేష్, మణుగూరు ఏరియా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై రాంగోపాల్, వత్స వాయి కృష్ణంరాజు, సీఎంఓఏఐ అధ్యక్షులు మదన్ నాయక్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి వెంకట రామారావు, ఏరియా సర్వే ఆఫీసర్ దయాకర్, వీరభద్రుడు, బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఆర్.భాస్కర్ రావు, డి.నరేష్ ఇతర అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నాడు.

## వందశాతం ఓటింగ్ లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

ఓటరు గుర్తింపు కార్డు (ఓటరు ఐడి) ఒక్కటే ప్రధానం కాదని, ఎన్నికల సంఘం సూచించిన వివిధ రకాల 18కార్డులను చూపించి కూడా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన మూడు విడతల ఎన్నికల్లో 90.14శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఈసారి ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ కావాలన్నారు. అనంతరం 18రకాల గుర్తింపు కార్డుల వివరాలను వివరించారు. ఆధార్‌కార్డు, పీహెచ్‌సీ ఫోటో, డ్రైవింగ్‌లైసెన్స్, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు, స్థానిక సంస్థలు వీటిలో ఉద్యోగులకు జారీచేసిన ఐడెంటిటీ కార్డులు, బ్యాంకులు/టీఎస్‌సీఎబి/డీసీబీఎస్/కోఆపరేటివ్ సంస్థలు ఉద్యోగులకు ఇచ్చే ఫోటోసహిత ఐడెంటీకార్డులు, హెల్త్‌కార్డులు, ఎన్‌పీఆర్ కింద ఇచ్చే ఐడెంటీ పత్రాలు, కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసినటువంటి ఫోటోతోకూడిన ఆరోగ్యబీమా పథకం కార్డు, మాజీ సైనిక ఉద్యోగుల పెన్షన్ పుస్తకం, వితంతు, వృద్ధుల పెన్షన్ ఉత్తర్వు ఫోటోతో కూడిన పత్రాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీచేసిన ఫోటోతోకూడిన గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, ఎస్సీ,ఎస్టీ, బీసీధ్రువపత్రం, స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపుకార్డు, ఆయుధ లైసెన్స్, వికలాంగ ధ్రువపత్రం, పార్లమెంట్, రాజ్యసభ సచివాలయం జారీచేసిన గుర్తింపుకార్డు, పట్టాపాసుపుస్తకం లతోపాటు ఆన్‌లైన్‌లో కూడా వెబ్‌సైట్‌నుంచి కూడా ఓటరు స్లిప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలియచేశారు.

## రైతులకు మెరుగైన మొక్కజొన్న విత్తనాలు సరఫరా చేయాలి



**వైరా టౌన్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త)**

సోమవారం నాడు గండగల పాడు గ్రామంలో విత్తన మొక్కజొన్న సాగుచేయు రైతులకు వైరా మండల వ్యవసాయ అధికారి మయాన మంజు ఖాన్ అధ్యక్షతన సీడ్ మొక్కజొన్న సాగు చేయు రైతులకు మరియు సీడ్ కంపెనీ ఏజెంట్స్ ద్వారా రైతులకు అగ్రిమెంట్ బాండ్ పేపర్లను రైతులకి ఇప్పించడం జరిగింది సింజంట కంపెనీ మరియు పయనీర్ కంపెనీ సంబంధించినటువంటి ఏజెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి కంపెనీల నుండి పొందిన విత్తన మొక్కజొన్న సాగు చేయ రైతులకు మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన అగ్రిమెంట్ పేపర్లను రైతులకు అందజేయడం జరిగింది. . దీని ద్వారా రైతులు నష్టం వాటిల్లినట్లయితే కంపెనీలు రైతులకు నష్టపరిహారం అందించే విధంగా రూపొందించి రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మేడా రాజేష్ మరియు సింజంట,పైనీర్ కంపెనీల యొక్క ఏజెంట్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరి గేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి,కారేపల్లి సర్కిల్ ఎన్నికల ఇంచార్జ్ బి.శ్రీనివాసులు,కారేప ల్లి సిఐ ఎన్.సాగర్ కోరారు.సోమవారం పంచాయతీ ఎన్నికలు,ప్రశాంతత పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి మం డలం గోవింద్రాల,బర్లగూడెం తదితర గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు,రాజకీయ పక్షాల నాయకులు,గ్రామస్తులతో ప్రత్యేక సమావే శం నిర్వహించారు.పోలీసు నిబంధనల కు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు.ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అల్లర్లు, అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల దృష్ట్యా అమలు చేయనున్న పోలీస్ నిబంధన లు,చట్టాలు, సెక్షన్లను వివరించారు.గ్రా మాల్లో పోలీసు బందోబస్తు పాటు నేరస్తులపై నిఘాను ఉంచటం జరుగు తుందన్నారు.ఈ సమావేశంలో కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్,ఏఎస్ఐ వెంకటరత్నం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు.

## ఏరులై పారుతున్న మద్యం....?

**కొణిజర్ల డిసెంబర్ 08 ప్రభాత వార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తయి,అక్కడికక్కడ అభ్యర్థులు ప్రచారాల్లో నిమగ్నమై వ్యూహ,వ్యూహాలు పన్నుతూ ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉండగా మరో ప్రక్కన మాత్రం ఎక్కడికక్కడ గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకుండా ముందస్తు బైండవర్ చేసి వారిని నియంత్రించడం జరిగింది. కానీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరికి వారు విచ్చలవిడిగా మధ్యాన్ని గోప్యంగా తెచ్చి ఉచితంగా పంపిణీ చేస్తుండడం గమనార్హం. ట మధ్యాన్ని ఎక్కడి నుండి కొనుగోలు చేసి తెస్తున్నారోనేనే సందేహం కూడా రాకుండా, మద్యం సీసాలపై స్టిక్కర్ ఉండదు, కనీసం రసీదు కూడా లేకపోవడంతో ఇట్టి మద్యం ఒరిజినల్ దేనా, లేక కల్తీదా, వేరే రాష్ట్రాల నుండి వచ్చిందా అనే అనుమానాలను ప్రజలు లేవనెత్తుతున్నారు. గ్రామాల్లో ఏరులై పారుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉంటూ ఎన్నికల నియమావలిని పటిష్టంగా అమలు పరచడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఓట్ల కోసం నాయకులు స్వలాభం దృష్ట్యా ఇలా మధ్యాన్ని ప్రజలకు పంచితే వారి ఆరోగ్యంపై పడే ప్రభావనష్టం ఎంత అనేది కూడా ప్రజలు గుర్తించక పోవడం దురదృష్టం. ఏది ఏమైనా ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రానికి ముగుస్తున్న దృష్ట్యా యంత్రాంగం పటిష్టసమన్వయంతో పనిచేసి ఏరులై పారుతున్న మధ్యాన్ని కట్టడి చేయాల్సి ఉంది.

## ఎన్నికల్లో కోతుల బెడద ప్రధాన ఎజెండా

**కారేపల్లి డిసెంబర్ 8 ప్రభాత వార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులకు ఆయా గ్రామ పంచాయతీల్లో కోతుల బెడదే ప్రధాన ఎజెండాగా మారింది. సింగరేణి మండలంలో దాదాపు అన్ని పంచాయతీల్లోనూ కోతుల బెడద తీవ్ర రూపం దాల్చడంతో ఎన్నికల బరిలో సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు..గ్రామీణ ప్రాంతాల్లో కోతుల బెడత తీవ్రతరం అవుతోంది కేంద్రమైన కారేపల్లి లో పగలే కాక రాత్రి సమయాల్లో వీధుల వెంబటి ప్రయాణించాలన్న ప్రజలు కోతులు దాడి చేస్తాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వారికి ఈ కోతులు కొత్త తిప్పలు తెచ్చి పెడుతున్నాయి. రైతులు స్థానిక ప్రజలుఎన్ని ప్రయత్నాలు చేసినా రోజురోజుకు కోతుల బెడత ఎక్కువ అవుతుంది తప్ప ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పుడు గ్రామాల్లో అన్ని సమస్యలకంటే కోతల సమస్యే ప్రధానంగా మారింది. పంచాయతీ ఎన్నికల్లో ఎవరు పోటీ చేసినా కోతుల సమస్య తీరిస్తేనే ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు ప్రజలు. దాంతో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వీటన్నింటిని పక్కనబెట్టి ఇప్పుడు కోతుల సమస్యపైనే దృష్టి సారిస్తున్నారు ప్రజలు. ఈ కోతుల సమస్యను ఎవరు తీరిస్తే వారికే ఓటేస్తామంటూ చెబుతున్నారు.ఎందుకంటే గ్రామాల్లో ఉన్న ఎన్నో సమస్యల కంటే కోతుల సమస్యే ప్రధాన సమస్యగా మారింది.

## ఊట్కూరు ఉప సర్పంచ్ గా కర్నాటి

**కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా కర్నాటి రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్ ఈసం హనుమంతరావు,వార్డు సభ్యులు సోమవారం సమావేశమై ఉప సర్పంచ్ గా కర్నాటి రాజేంద్ర ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రిటర్నింగ్ అధి కారి కిషన్,స్థానిక పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్,సర్పంచ్ హనుమంతరావు సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించడం జరిగింది.పంచాయతీ అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి,మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఉప సర్పంచ్ గా ఎన్నికైన రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఉప సర్పంచ్ గా ఎన్నికైన రాజేంద్ర ప్రసాద్ ను సర్పంచ్ ఈసం హనుమంత రావు,నూతన వార్డు సభ్యులు సామినేని వెంకటేశ్వర్లు,నల్లమోతు సుధాకర్,ఎట్టి రాములు, బొర్రా నాగేశ్వరరావు, గొగ్గల బుచ్చి రాములు, కొలిపాక ఉమా, ముక్తి అపర్ణ, బొర్రా రజిని, గుంపెనపల్లి పుష్ప, గ్రామస్తులు అభినందించారు.

## తిమ్మారావుపేట కేంద్రంగా నూతనంగా ఏడిఏ కార్యాలయం.

**ఏన్కూరు,డిసెంబర్ 08, ప్రభాత వార్త :**



తల్లాడ మండల కేంద్రంలో ఉన్న ఏడిఏ కార్యాలయాన్ని త్వరలో మండల పరి ధిలోని తిమ్మారావుపేట గ్రామంలో..నూతనంగా కేంద్రంగా ఏర్పాటు చేసి ఏడి ఏ కార్యక లాపాలను సాగించనున్నారు.గతంలో తల్లాడ మండలంలో ఏడిఏ పరిధిలో ఉన్న ఏన్కూరు మండలం ఇక నుంచి తిమ్మారావుపేట ఏడీఏ పరిధి లోకి వస్తోంది.చీమలపాడు..కారేపల్లి..ఏన్కూరు కలిపి తిమ్మరావుపేట ఏడిఏ పరిధిలో నుంచి త్వరలో సేవలందించుబోతున్నారు.కరెంట్ బిల్లుల ఎగువ.. తగువ వ్యత్యాసాలతో పాటు ఇతర వినియోగదారుల సమస్యలు పరిష్కరిం చేందుకుగాను తల్లాడ మండల కేంద్రంలో ఉన్న ఈఆర్ ఓ కార్యాలయం మం డల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో ఏర్పాటు చేయనున్నారు.గతంలో తల్లాడ ఏడిఏ పరిధిలో ఉన్న ఏనుకూరు మండలం ఇకనుంచి తిమ్మారావుపే ట ఏడిఏ పరిధిలోకి రానుంది.చీమలపాడు..కారేపల్లి.. ఏనుకూరు కలిపి తిమ్మారావుపేట ఏడిఏ పరిధిలో సేవలు అందించబోతున్నారు.ఏన్కూరు సర్కిల్ ను తిమ్మారావుపేట..ఏన్కూరు సర్కిల్ గా ఈ రెండు విభజించేది ఎప్పుడు అని..స్థానికులు ప్రశ్నిస్తున్నారు.విద్యుత్ ఏన్కూరు సెక్షన్ ఉండడము వల్ల వి ద్యుత్ శాఖ ఏఈకి పని భారం ఎక్కువ కావడంతో విద్యుత్ కు అంతరాయం జరిగే పరిష్కారానికి సమయం ఎక్కువ అవడంతో వినియోగదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.ఏన్కూరు సెక్షన్ కింద..ఏనుకూరు..నాచారం సబ్ స్టేషన్ పరిధిలోకి వస్తే..తిమ్మరావుపేట సెక్షన్ ను..జన్నారం..తిమ్మారావు పేట..సబ్ స్టేషన్ పరిధిలోకి రావడం జరుగుతుంది.సెక్షన్లు విభజించడం వల్ల ఉద్యోగులకు పని భారం తగ్గుతుందని..ఆ విధంగా విద్యుత్ శాఖ ఉన్నతాధి కారులు ఏన్కూరును రెండు సెక్షన్లు గా విభజించాలని మండల ప్రజలు కోరు తున్నారు.




## కాంగ్రెస్ నాయకుడు అన్నెం వెంకటేశ్వరరెడ్డి హఠాన్మరణం

**తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కుర్నవల్లి కు చెందిన ఆయిల్ సీడ్స్ మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ నాయకులు అన్నెం వెంకటేశ్వరరెడ్డి (58) సోమవారం తెల్లవారుఝామున గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొనే నాయకుడు, మృధు స్వభావి అయిన వెంకటేశ్వరరెడ్డి హఠాన్మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విజయంలో కుర్నవల్లిలో తీవ్రంగా కృషి చేశారు. వెంకటేశ్వరరెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా బుధవారం ఉదయం కుర్నవల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

### పలువురు నివాళులు..

వెంకటేశ్వరరెడ్డి మరణ వార్త తెలియగానే జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దిగ్భ్రాంతి చెందారు. వెంకటేశ్వరరెడ్డి తనతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని, ఇటీవల నాయకులతో కలిసి సత్తుపల్లి వచ్చారని గుర్తు చేసుకున్నారు. అలాగే మృతదేహాన్ని జక్కంపూడి కిషోర్, అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, ఐలూరి వెంకట కోటారెడ్డి, దూళ్ళ జనార్ధన్, ఉప్పెర్ల రామారావు, గంటల వెంకటాచారి, దిరిశాల నరసింహారావు తదితరులు సందర్శించి, నివాళులర్పించారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా మానిటరింగ్ అధికారి

**తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా మానిటరింగ్ అధికారి పి. ప్రభాకరరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 9వ తరగతిలో ఫిజిక్స్ బోధిస్తున్న తీరును పరిశీలించారు.

## రామచంద్రాపురంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



**తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తోట రామారావు, ఉప సర్పంచ్ నునావత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రేగళ్ళ రామారావు, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగునీరు

**నడిగూడెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

యాసంగి సీజన్ కు గాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగునీరు ఇచ్చేందుకు నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో సీఈ పరిధిలో ఎస్సారెస్పీ స్టేజి 2 కింద 2,14,080 ఎకరాలకు 14 టిఎంసి లు మూసి కింద 30,000 ఎకరాలకు నాలుగు టిఎంసిలు ఎత్తిపోతల పథకాలు కలుపుకొని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 2,29,961 ఎకరాలకు 22 టీఎంసీలు ఇవ్వాలని నిర్ణయించారు.

# శాంతియుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అలజడి సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు**

**డి.ఎస్.పి సతీష్ కుమార్**

బూర్గంపహాడ్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త):

ఈనెల 11వ తేదీన జరగనున్న స్థానిక ఎన్నికల్లో శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డి.ఎస్.పి సతీష్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల తో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని 5 గంటల తరువాత నుండి ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే సమయంలో సెల్ ఫోన్ వాటర్ బాటిల్ లాంటివి తీసుకెళ్లరాదని తెలియజేశారు. 100 మీటర్ల పరిధిలో కి అనుమతి లేని వ్యక్తులకు ప్రవేశం లేదని తెలియజేశారు. శాంతియుద్ధ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని అలజడి సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా



ఘర్షణలకు దిగుతున్నట్లు అనిపిస్తే 100 కి లేదా స్థానిక ఎస్సై పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో కూడా ఎన్నికల కోడ్ ప్రకారం కేసు నమోదు అయితే పాత కేసులు ఉన్న వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం లేదా బైండోవర్ చేయడం జరుగుతుందని సూచించారు. ఎటువంటి గొడవలకు అవకాశం ఇవ్వకుండా స్థానిక ఎన్నికలను సోదరభావంతో నిర్వహించుకోవాలని కోరారు. అంతకుముందు తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి లు మాట్లాడుతూ 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి అదే పోలింగ్ కేంద్రంలో కౌంటింగ్ నిర్వహిస్తామని సాయంత్రం 5 గంటల లోపు పూర్తిస్థాయి ఫలితాలు ఆయా కేంద్రాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలలో వెల్లడిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క ఓటర్ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ ఐడి లేదా బిఎల్వోలు అందించిన ఓటర్ స్లిప్పులను తీసుకెళ్లాలని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు అధికారులు 100 మీటర్ల పరిధిలో నుంచి సంబంధిత బి ఎల్ ఓ లు సహకారంతో వీల్ చైర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధికారులకు బదిలీ ఉంటుంది గ్రామస్తులు ఎప్పటికీ గ్రామంలోనే ఉండాలి ఈ విషయాన్ని గ్రహించి స్నేహపూర్వకంగా ఎన్నికలు నిర్వహించేలా అధికారులకు సహకరించాలని కోరారు. ఘర్షణలకు పాల్పడిన వారిపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేస్తారనేది విషయాన్ని మరచిపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మేడాప్రసాద్, అదనపు ఎస్సై నాగబిక్షం, ట్రైన్ ఎస్సై ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జెండాలన్ని ఒకవైపు .. జెండా లేని స్వతంత్ర్య అభ్యర్థి మరోవైపు

**-వన్‌సైడ్ వార్‌గా దూసుకుపోతున్న చందునాయక్**

**-ప్రచారంలో నీరాజనం పలుకుతున్న జనం**

**-మా ఓటు మీకు నంటూ హామీలు ఇస్తున్న వైనం**

సారపాక, ప్రభాతవార్త :

సారపాకలో గ్రామపంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. అనేకసార్లు స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో తండ్రి, ఆ తరువాత కొడుకు అయిన చందునాయక్ సర్పంచ్‌లుగా విజయబావుటా ఎగురవేశారు. చివరిసారిగా సర్పంచ్‌గా అతనే పనిచేశారు. కానీ ఈ సారి సారపాక సర్పంచ్



స్థానం ఎలాగైనా చేజిక్కించుకోవాలని అనేక ఎత్తుగడలు వేస్తున్నారు. ఎత్తుగడలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో వామపక్షాలు, మిత్రపక్షాలు, కార్మిక సంఘాల జెండాలన్ని జత కట్టాయి. అదేవిధంగా ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ పార్టీ సైతం మద్దతు ఇస్తున్నట్లు వినికిడి. ఈ తరుణంలో జెండాలన్ని ఒకవైపు ఉన్నా ఎటువంటి రాజకీయ, కార్మిక సంఘ జెండా లేని నా వెంటనే ప్రజలు ఉన్నారని, మరలా సర్పంచ్‌గా నేనే గెలుస్తానని, సర్పంచ్ స్థానాన్ని ముచ్చటగా మూడవసారి కైవసం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

-వన్‌సైడ్ వార్‌గా దూసుకుపోతున్న చందునాయక్

ప్రచారంలో దూసుకుపెంచిన చందునాయక్ వన్‌సైడ్ వార్‌గా దూసుకుపోతున్నారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. గత 8 యేండ్లుగా పాలకవర్గం లేక కుంటుపడిన అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నారు. తన మదిలో ఉన్న కార్యకలాపాలను వెల్లడిస్తున్నారు. ఈ తరుణంలో ప్రచారం నిమిత్తం వార్డుల వారీగా వచ్చిన చందునాయక్‌కు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. మీ హాయాంలోనే నిలువ నీడ తెచ్చుకున్నామని, ఇండ్ల ముందు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మీ దయతోనే వచ్చాయని, పొందిన సేవలను మర్చిపోమని, ఈ సారి కూడా మా ఓటు మీకే వేస్తామని హామీ ఇస్తున్నారు.

# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**-భద్రాచలం ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాచలం,(ప్రభాతవార్త ::

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ (స్టాటిక్ సర్వేలెయన్స్ టీం) చెక్‌పోస్టును తనిఖీ చేశారు.చెక్‌పోస్టు నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్, తదితరులు పాల్గొన్నారు.






# ఎంఈఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన యుటిఎఫ్ మండల నూతన కమిటీ

బూర్గంపహాడ్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త):

ఇటీవల జరిగిన బూర్గంపహాడ్ మండల టీఎస్ యూటీఎఫ్ మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా నూతన కమిటీఅధ్యక్షులుగా ఎన్నికైనబి. బాలు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎం.



సత్యనారాయణ నాతో పాటు కార్యవర్గ సభ్యులు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ యదు సింహరాజుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించటంలో కీలకపాత్ర వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తేజావత్ రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలు పి. ఉమాదేవి, కోశాధికారి డిప రామకృష్ణ, మహిళా కార్యదర్శి ఎంజే విజయశ్రీ, మహిళా కన్వీనర్ బి అనిత, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్, ఆడిటర్ బి.శివరాం, కార్యదర్శులు ఎస్ జనార్దన్ టీవీఎస్ ప్రసాద్ ఎం శేషాచార్యులు పి సత్యనారాయణ జె స్వర్ణకుమారి లు పాల్గొన్నారు.

# ఐటీసీ ప్లాంట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

సారపాక, డిసెంబర్ 9, (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ పిఎస్పీడీ భద్రాచలం యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం సందర్శించారు. యూనిట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లో అమలు చేస్తున్న ఆధునిక భద్రతా ప్రమాణాలు, ఎనర్జీ ఎఫిషియెన్సీ చర్యలు, అలాగే యంత్రాంగ పనితీరును మెరుగుపరచడంతో పాటు బ్రేక్‌డౌన్‌లను తగ్గించేందుకు చేపట్టిన టిపిఎం (టోటల్ ప్రొడక్టివ్ మెయింటెనెన్స్) విధానం గురించి కలెక్టర్‌కు విపులంగా వివరించారు.ప్రాసెస్ కంట్రోల్ వ్యవస్థలు ఉత్పత్తి ప్రతి దశలో ఎలా ఖచ్చితత్వం, నాణ్యత, ఆపరేషనల్ నమ్మకాన్ని నిర్ధారిస్తున్నాయో మేనేజ్‌మెంట్ ప్రెజెంటేషన్ రూపంలో తెలియజేసింది. పేపర్ బోర్డ్ తయారీ ప్రక్రియలో వినియోగిస్తున్న ఆధునిక యంత్రాంగం, ఆటోమేషన్ టెక్నాలజీ, పర్యావరణ హిత తయారీ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్శన ద్వారా ఐటీసీ పి ఎస్ పి డి యూనిట్‌లో భద్రత, టిపిఎం ఆధారిత సామర్థ్యవృద్ధి, పర్యావరణానుకూల ఉత్పత్తి విధానాలపై ఉన్న నిబద్ధతను జిల్లా పరిపాలన మరింత సమగ్రంగా అవగాహన చేసుకుంది. ప్లాంట్ కార్యకలాపాలలో నాణ్యత, భద్రత, పారిశ్రామిక ప్రమాణాల అమలుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిసి యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్ సింగ్, పేపర్ !! బోర్డ్ హెడ్ రాంబాబు, హ్యూమన్ రిసోర్సెస్ హెడ్ పి. శ్యామ్ కిరణ్, అడ్మిన్ హెడ్ చెంగల్ రావు తదితర సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అమర గాయకులు ఘంటసాల, బాలసుబ్రమణ్యం జయంతి

పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పాల్వంచ కేటీపీఎస్ కాలనీలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపము లో ఘంటసాల, బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలను పాల్వంచ ఖాసిం మెగా ఈవెంట్స్, శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి, పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాన గంధర్వులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం ఆలపించిన సూపర్ హిట్ పాటలను స్థానిక కళాకారులు గాన లహరిలో అద్భుతంగా ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అమర గాయకులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటాలకు గౌరవ అతిథులు, కళాకారులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఘంటసాల పాడిన పాటలు



ప్రజల్లో చిరస్థాయిగా ఉండిపోతాయని, ఆయన 100కు చిత్రాలకు పైగా సంగీత దర్శకత్వం కూడా వహించారని, అద్భుతమైన భగవద్గీతను సామాన్యులకు సైతం అందుబాటులోకి తెచ్చిన మహనీయులని ఘంటసాలని కొనియాడారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీ వారిని ఈ సందర్భంగా అభినందించారు. మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే అంతవరకు ప్రతి ఒక్క వ్యక్తి ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలతోనే జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ మాట్లాడుతూ... దాదాపు 16 భాషలలో, 40 వేల పైచిలుకు పాటలు పాడి గిన్నిస్ బుక్ రికార్డు కూడా ఎక్కిన ఎస్పీ బాలసుబ్రమణ్యం ఘనత అనిర్వచనీయమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా గానలహరిలో పాల్గొని, అద్భుతమైన పాటలను పాడిన గాయని గాయకులను గౌరవ అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గాయకులు ఖాసిం, భాష సైదులు, వెంకటేశ్వరరావు, కొండలరావు, సింధు తపస్వి, మోలా, మీరా రాంబాబు విజయ్, ప్రసన్న, రమ, జ్యోతి, దేవమణి, సబిత, శ్రీనివాస్, శ్రీపాద సత్యనారాయణ, గోవర్ధన్, మస్తాన్, గాంధీ, మోహన్,రాంబాబు, వసంత్, రసూల్, ప్రసాద్,సిద్దా మోలా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ పూజ పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు

పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పాత పాల్వంచ షిరిడి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో గురు స్వామి పాశం నాసరయ్య, పార్వతీ దంపతుల ఆధ్వర్యంలో మహ పడిపూజ నిర్వహించారు. సోమవారం సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాపడి పూజలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి యం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. 18సార్లు అయ్యప్ప మాల వేసి శబరిమలై వెళుతున్న గురు స్వామి పాశం నాశరయ్య దంపతులను కొత్వాల శాలువా పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, జాలే జానకి రెడ్డి,ఎర్రం శెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న,పైడిపల్లి మహేష్,పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ,శిరిడి సాయిబాబా దేవాలయం కమిటీ సభ్యులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టు నరసింహారావు,పాశం నరసింహారావు,పాశం గోపాలరావు, కట్టా శ్రీను,బొందిల శేషగిరిరావు, మిర్యాల కమలాకర్,మసనం శరత్,వంగా రమేష్,కోసూరి కిరణ్, కరకుల సతీష్,మల్లెల నాగేందర్, కిలారి సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి

### కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్

### ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి

చంద్రుగొండ ప్రభాతవార్త రెండో విడత సాధారణ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రహిమాన్ సూచించారు. సోమవారం చంద్రుగొండ రైతు వేదికలో చంద్రుగొండ మండలంలోని 14 గ్రామపంచాయతీలలో సర్పంచ్, వార్డు నెంబర్లు గా పోటీలో ఉన్న అభ్యర్థులకు పోలీస్, రెవిన్యూ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహిమాన్, స్టేట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి లావణ్య, జిల్లా ఎన్నికల సహాయ అధికారి ఎంపీడీవో బయ్యారపు అశోక్, తహశీల్దార్ బి సంధ్యారాణి,



పాల్గొని అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. అభ్యర్థులు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. ఓటు వేసి అభ్యర్థులు పోలింగ్ కేంద్రంలోకి పేపర్ స్లిప్పులు, సెల్ ఫోన్, పెన్ను, ఇతరత్రా వస్తువులను ఏవి కూడా తీసుకొని రావద్దని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు నిర్వహించ రాదన్నారు. సభలు సమావేశాలు ర్యాలీలు ఏమి నిర్వహించాలన్న ఎన్నికల అధికారులకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత డీఎస్పీ పరిశీలించి అనుమతిని మంజూరు చేస్తారన్నారు. పోలింగ్ తర్వాత ఓటింగ్ సమయంలో ఏ గ్రామపంచాయతీకి సంబంధించిన అభ్యర్థులు ఆ పోలింగ్ కేంద్రాల వద్దనే ఉండాలని, ఇతర పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వ్యక్తులు ఎవరు వచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్న ఒంటిగంట వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఒంటిగంటకు ఒక్క నిమిషం ఆలస్యమైనా ఎవరిని లోనికి అనుమతించమన్నారు. ప్రతి ఒక్క అభ్యర్థి ఎన్నికల నియమాలను తూచా తప్పకుండా ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి , చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ, 14 గ్రామపం చాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు, అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఎన్నికల నిర్వాహణ అధికారులు, ఆర్వోలు, పాల్గొన్నారు.

## ఐడిఓసిలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు...

### విజేతలకు బహుమతులు...

కొత్తగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఐ.డి.ఓ.సి మీటింగ్ హాల్ నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, జడ్.పి. సి.ఇ.ఓ. నాగలక్ష్మి , మెప్మ పీడీ రాజేష్ జ్యోతి, దివ్యాంగ సంఘాల అధ్యక్షులు ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు యు.డి.ఐ.డి. కార్డులు పొందాలని, వివరాలను తెలియచేశారు. క్రితంలో పొందిన యు.డి.ఐ.డి. కార్డుల సవరణలు పోర్టల్ ద్వారా చేసుకోవచ్చని, జిల్లాలో దివ్యాంగుల ద్వారా సంఘాలుగా తయారయి, పొదుపు చేసి రుణాలు పొందవచ్చని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను పొందాలని, దివ్యాంగులు ఎలాంటి సమస్యలు ఉన్న తమను సంప్రదిస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. జెడ్. పి. సి.ఈ.ఓ. (జిల్లా విద్యా శాఖ ఇంచార్జి) మాట్లాడుతూ... ప్రతి మండలంలో భవిత సెంటర్లు ఏర్పాటు చేశామని, ప్రత్యేక అవసరత కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ అందిస్తున్నామని, వారిలో నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామని, భవిత సెంటర్లను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దామని ఈ సౌకర్యాలు ప్రత్యేక అవసరత ఉన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీరి కోసం ఐ.ఈ.డి. కోఆర్డినేటర్స్ మండలాల వారిగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. వికాసం ప్రత్యేక పాఠశాల బధిర విద్యార్థులు వేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. వివిధ రంగాలలో దివ్యాంగుల కొరకు సేవలు అందిస్తున్న వారికి, అసోసియేషన్ సభ్యులకు, ఎం.ఈ.జి.ఆర్.ఎస్., సెర్ప్ సిబ్బందిని, ప్రభుత్వ శాఖలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బందిని మొత్తం 120 మందిని మెమెంటో, శాల్వాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది, ఐ.ఈ.డి. కోఆర్డినేటర్ సైదులు, బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్, బదిరుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు సతీష్, మదర్ తెరిసా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కృష్ణ, విహెచ్పిఎస్ సంఘం అధ్యక్షుడు సుధాకర్, అక్షయ దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు షమీం, ఎన్ పి ఆర్ డి సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జగ్గుదాస్, బి.లక్ష్మణ్, ఎం.డి ముజాహిద్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ






## పర్సనల్ డిపార్ట్మెంట్ కార్యకలాపాలపై సమీక్ష...

కొత్తగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త: సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ లోని కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ల అధికారులతో సోమవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (ఐఆర్!!పిఎం) ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం(పర్సనల్) కవిత నాయుడు సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా కొత్తగూడెం రీజియన్ లోని కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ఏరియాల వారిగా2024 సంవత్సరానికి గాను గుర్తించబడిన దీర్ఘకాలిక గైర్హాజరైన ఉద్యోగులపై తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి , గైర్హాజరు కాకుండా ఇతర కారణాల ద్వారా గుర్తించబడిన కేసులలో తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి, కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు కార్మికులను ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు నమోదు చేసే ప్రక్రియ, కాంట్రాక్టు కార్మికులు కార్పొరేట్ బ్యాంక్ సాలరీ ప్యాకేజీ అకౌంట్స్ కు మారుట, 2025 సంవత్సరానికి గాను ఇవ్వవలసిన పదోన్నతుల స్థితి/ఏరియాలో ఉన్న ఇతర ఖాళీల భర్తీకి సంబంధించి, ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి/ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను నమోదు చేయటం మొదలైన అంశాలపై ఏరియాల వారీగా సంబంధిత ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజగోపాల్, ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు జి.వి.మోహన్ రావు, ఎస్.రమేష్, ఏ.తుకారాం, శ్యామ్ ప్రసాద్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



# ఎలివేటెడ్ మేకల షేడ్ ఫామ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

*చంద్రుగొండ ప్రభాతవా*

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలోని తలారి రవికి చెందిన ఎలివేటెడ్ షెడ్డు ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎలివేటెడ్ షెడ్డు వల్ల కలిగే ఉపయోగాలను రైతు నుంచి నేరుగా తెలుసుకున్నారు. ఎలిమేటెడ్ లో మేకలు, గొర్రెలు, పెంచడం ద్వారా జీవాల్లో అంటు వ్యాధులు ప్రభలకుంగా ఉంటాయన్నారు. అలాగే పిల్లల మరణాల శాతం గణనీయంగా



తగ్గుతుందన్నారు. ఈ షెడ్డు వల్ల జీవాల మూత్రం, పేడ, కింద పడిపోవడం ద్వారా ఎలివేటడ్ ఫ్లోరింగ్ పరిశుభ్రంగా ఉంటుందన్నారు. తద్వారా అంటు వ్యాధులు కూడా వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. దీంతో జీవాలు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. అలాగే రైతు తలారి రవి స్వయంగా తయారు చేసినటువంటి గడ్డి కోసే యంత్రం, హ్యాచరో యూనిటి, ఫీడ్ మిక్చర్ ను సందర్మించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, మండల పశువైద్యాధికారి డాక్టర్ వి సంతోష్, గ్రామ



# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**పోలింగ్ పూర్తయ్యే వరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

*కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలని, పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం జిల్లాలోని భద్రాచలం బ్రిడ్జి పాయింట్ నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెయన్స్ టీం చెక్పోస్టును తనిఖీ చేశారు. చెక్పోస్టు లో అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు, మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు. జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన క్షయ ఎక్సరే ప్రోగ్రాం...

**క్షయ రైత సమాజాన్ని ఏర్పరచడమే మన లక్ష్యం**

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

క్షయ రైత సమాజాన్ని నెలకొల్పడమే ఏకైక లక్ష ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డిఎం అండ్ హెచ్ ఓ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు రామవరం పిహెచ్సి ఆధ్వర్యంలో చిట్టి రామవరం లో క్షయ వ్యాధిగ్రస్తుల ఎక్రే కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా చిట్టి రామవరం బస్తీ దావకానలో ఏర్పాటు చేసిన ఎక్సరే కార్యక్రమంలో డాక్టర్ రాము మాట్లాడుతూ... క్షయ రైత సమాజాన్ని నెలకొల్పాలనే ఏకై లక్ష ్యం తో కలెక్టర్ తీసుకున్న ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ పూలుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి ఎక్రేలు తీసి అలాగే తెమడ పరీక్షల కోసం వారి శాంపిల్స్ తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. రోగ నిర్ధారణ అనంతరం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మారుమూల పల్లెల్లో కూడా క్షయ ఎక్సరే, తెమడ పరీక్షలు నిర్వహించి క్షయ నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీనివాసు, డాక్టర్ అజయ్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ వి శ్రీనివాసరావు, కృష్ణవేణి, రఫెల్, ఎక్రే టెక్నీషియన్ సాయికుమార్, ఏఎన్ఎంలు కవిత, తార, శ్రీలక్షి ్మ, వరకుమారి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి,రమాదేవి, సరోజిని, భవాని (ఆశ), రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# శ్యామల గోపాలన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్నిస్ పోటీలు...

**క్రీడలకు పూర్తి మద్దతు ఉంటుంది : నల్లా సురేష్ రెడ్డి**

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

శ్యామల గోపాలన్ ట్రస్ట్ ద్వారా క్రీడలకు పూర్తి మద్దతు ఉంటుందని, తమ సహాయ సహకారాలు అందిస్తామని శ్యామల గోపాలన్ ట్రస్ట్ చైర్మన్, ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్ అధినేత నల్ల సురేష్ రెడ్డి స్పష్టం చేసారు. పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియంలో ఆదివారం శ్యామల గోపాలన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెన్నిస్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్యామల గోపాలన్ జన్మదిన వేడుకల్లో భాగంగా మా ట్రస్టు ద్వారా టెన్నిస్ పోటీలను నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా, విజయవాడ, గుంటూరు టెన్నిస్ క్రీడాకారులు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. పాల్వంచ పేరు క్రీడల ద్వారా ప్రపంచంలో చూపుటకై ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ మ్యాచ్ ను పాల్వంచ లో ఏర్పాటు చేయడంలో మా ట్రస్ట్ ద్వారా నావంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఏటీపీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... టెన్నిస్ రంగంలో పాల్వంచను ప్రపంచానికి పరిచయం చేస్తానని తెలిపిన నల్ల సురేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు తల్లిదండ్రులు పిల్లలను క్రీడా మైదానాలకు అలవాటు చేయాలని సూచించారు. అండర్ 10,12,14 విజేతలకు బాలురుల విభాగంలో విన్నర్ విహార్ (గుంటూరు), రన్నర్ యువన్ సాయి (భద్రాద్రి), అరిన్ (ఖమ్మం), రిషి (ఖమ్మం), రిషి ఆర్యన్, బాలికల విభాగంలో ప్రీతి ప్రజ్వల్ విన్నర్ భద్రాద్రి, శాన్వి రన్నర్ ఖమ్మం, భానుశ్రీ రన్నర్ భద్రాద్రి, అండర్ 14లో భాను శ్రీ భద్రాద్రి , ప్రవస్తి (రన్నర్)భద్రాద్రి లకు నల్ల సురేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# అందరు పోక్సో చట్టం పైన అవగాహన కలిగి ఉండాలి

**షీ టీం, ఏహెచ్టీయూ ఎస్సై రమాదేవి**

*కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు పోక్సో చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని షీ టీం, ఏహెచ్టీయూ ఎస్సై రమాదేవి అన్నారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి సురక్ష ఒకేషనల్ కాలేజీలో పోక్సో చట్టంపై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించి వాటిని



నివారించడంలో షీ టీమ్, ఏహెచ్టీయూ పోలీస్, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా మహిళలపై ర్యాగింగ్,ఈవ్ టీసింగ్, ఫాలోయింగ్, కామెంటింగ్, రాంగ్ కాల్స్, రాంగ్ మెస్సగింగ్, మిస్ బిహేవింగ్, చేసినా,వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వంటి సామజిక మధ్యమాలలో గాని ఇంకేవిదంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని మహిళకు, పిల్లలకి న్యాయం జరిగేలా చూస్తూ మరియు మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగా అయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలిపారు. 18 ఏళ్ళు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు. మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి, చైల్డ్ లేబర్స్, చైల్డ్ బెగ్గర్స్, మిస్సింగ్ చిల్డ్రన్, స్కూల్ డ్రాప్ ఔట్స్,1098 కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, షీ టీమ్ ఏఎస్సై నాగయ్య, కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

**బోనకల్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అఖిలపక్ష పార్టీల మద్దతుతో బోనకల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మంగమ్మ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా మంగమ్మ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణులు బోనకల్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దంపతులు శ్రీమతి భూక్యా మంగన్న, బీపీ నాయక్ లు మాట్లాడుతూ అభివృద్ధిలో పోటీపడి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామని ఒక్కసారి సర్పంచిగా అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రచారంలో భాగంగా బ్యాట్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, నిరంతర విద్యుత్ సరఫరా పై ప్రత్యేక దృష్టి, వీధి దీపాలు, ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ప్రభుత్వ విద్య పై ప్రత్యేక దృష్టి, పాఠశాలల అభివృద్ధి చేయడం, పాఠశాలలో చదివి విద్యార్థులకు నగదు పారితోషకాలు, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు, శాంతి భద్రతల కమిటీలు ఏర్పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు



అందేలా కృషి, మధిర ఎమ్మెల్యే, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. తమ బిడ్డగా, విద్యావంతురాలిగా, ఒక సేవకురాలిగా అవకాశం కల్పించాలని అందరికీ అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవ చేస్తామన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు యువత సహకారాన్ని అందించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు. చాప వెంకటేశ్వరరావు. పోటు వెంకటేశ్వర్లు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అందరికీ అందుబాటులో ఉంటా..

### .గ్రామ సమస్యలు పరిష్కరించుతా.

**బోనకల్, ప్రభాతవార్త::**

మండల కేంద్రమైన బోనకల్ గ్రామ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటా, గ్రామ సమస్య లు పరిష్కరించుతా, ఉంగరం గుర్తుకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం, టిడిపి, బిజెపి పార్టీల మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ సర్ప ంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన భానోతు జ్యోతి అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మొదలు బానోతు జ్యోతి, కొండా దంపతులు తమ గెలుపుతో పాటు వార్డు సభ్యుల గెలుపు కొరకు ఇంటింటికి ప్రచారం ముమ్మురంగా నిర్వహిస్తున్నారు. శనివారం, ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని చేపడుతున్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి, కొండా దంపతులు సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసునని, పరిష్కరించే మార్గాలు తెలుసునని



ప్రజాసేవే పరమావధిగా పని చేస్తామని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రజలందరూ ఆశీర్వదించాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామన్నారు.. బోనకల్ గ్రామ ప్రజలందరూ బాగా ఆలోచించండి మీ బిడ్డగా గ్రామానికి అందుబాటులో ఉంటూ ఆపద వస్తే మీ ఇంటి ముందు నిలబడి సమస్య పరిష్కరిస్తామని ఓట్లు వేసి గెలిపించాలని

## సిపిఎం అభ్యర్థుల విజయంతోనే గ్రామాల అభివృద్ధి.

.

**బోనకల్, ప్రభాతవార్త:**

సిపిఎం ప్రజా ప్రతినిధులతోటే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో బీఆర్ఎస్, సిపిఐ, వైఎస్ఆర్ సిపి పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థి మంద కరుణ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థి మంద కరుణ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఈ సందర్భంగా ఆయన కోరారు. అదేవిధంగా సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ, వైఎస్ఆర్సిపి వార్డు మెంబర్లను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ప్రజా పతినిధులు నీతి, నిజాయితీగా గ్రామాల అభివృద్ధికి పాటుపడతారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో కేవలం ఉచిత బస్సు మాత్రమే అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని ఆయన



ఓటర్లకు పిలుపునిచ్చారు. సిపిఎం అభ్యర్థులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైతే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని, గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.గతంలో గోవిందాపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సర్పంచ్ గా ఎన్నికైతే ఐదేళ్లపాటు గ్రామంలో ఎలాంటి రాజకీయ పరిస్థితులు సృష్టించారో గ్రామ ప్రజలందరికీ తెలుసునన్నారు. కానీ 30 ఏళ్లుగా సిపిఎం నాయకులు సర్పంచ్ లుగా ఉన్న సమయంలో ఏనాడూ రాజకీయ హత్యలు జరగలేదన్నారు. కాంగ్రెస్ నాయకుడు సర్పంచ్ గా ఉంటే సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్య జరిగిందన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామంలో ఓటర్లందరూ ఆలోచించే గ్రామాభివృద్ధికి, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి మంద కరుణను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మంద కరుణ, పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

### దేశినేనిపాలెంలో ప్రజలతో ఏసిపి వసుంధర యాదవ్

**మధిర డిసెంబర్ 8 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ కోరారు. సోమవారం మధిర మండల పరిధిలోని దేశినేనిపాలెం గ్రామంలో మధిర పట్టణ సిఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని ప్రలోభాలకు ఒత్తిడిలకు లోను కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిబంధన మేరకు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాల నిర్వహించుకోవాలని కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు రూ.50 వేల కు మించి నగదు ను వెంట తీసుకురాకూడదని, ప్రచార సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని అన్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ ప్రాంతాలలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఓట్ల లెక్కింపును నిర్వహించి ఫలితాలను ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని అమలు చేస్తూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా రాజకీయ పక్షాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యవహరించాలని ఇందుకోసం అధికారులు పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలకు అందరూ సహకరించాలని ఏసిపి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై చంద్రశేఖర రావు సిబ్బంది ఉన్నారు.






## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో సోమవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, సోమా సుమన్, వరగాని వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమా ధనుంజయ్, కృష్ణమూర్తి,పబ్బా రామ్మూర్తి, చంద్రశేఖర్, దేవరశెట్టి సోమయ్య, ఇల్లెందుల నవీన్, అంతటి దినేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త;**

సూర్యాపేట: వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని పాస్టర్లు రెవ.డా.సిన్హా, రెవ.డా.ప్రభుదాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల కెనరా బ్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబ్రిక్ స్పా డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ సర్వీసెస్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందించి మరింతగా అభివృద్ధి చెందాలని అన్నారు.అనంతరం ఫ్రాంచైజ్ నిర్వాహకులు గోపికృష్ణ మాట్లాడుతూ ఫ్యాబ్రిక్ స్పా డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ సర్వీసెస్ వివిధ నగరాలలో సేవలందిస్తున్న ప్రముఖ ఫ్యాబ్రిక్ కేర్ సంస్థ అని తెలిపారు.బ్లీచింగ్ అండ్ వైటనింగ్, డ్రై క్లీనింగ్,స్టెయిన్ రిమూవల్, స్టీమ్ ప్రెస్, కార్పెట్ కర్టెన్స్ టాయ్స్ అండ్ బాగ్స్ క్లీనింగ్, శారీ పాలీసింగ్, స్టిచ్చింగ్ అండ్ డార్నింగ్ వంటి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, బిషప్ సల్మాన్ రాజ్, రెవ.డా.శాంసన్ మామిడి, రెవ.సామెల్ కిరణ్, రెవ.అజర్య, రెవ.బాబురావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఊర్మిళ,ఫ్యాబ్రిక్ స్పా సర్వీసెస్ జోనల్ ఇంచార్జ్ మయప్ప, టీమ్ లీడర్ మహేష్, అంబేద్కర్ నగర్ విశ్వాస ప్రార్థన మందిరం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాలను పరిశీలించిన ఆర్డిఓ.

**తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తాటిపాముల, తొండ, వెలిశాల, బండ్లపల్లి, గుండెపూరి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సూర్యాపేట రెవిన్యూ డివిజన్ అధికారి వేణుమాధవ్రావు సోమవారం తహసీల్దార్ హరిప్రసాద్ తో కలసి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు వీరితో సీఐ నాగేశ్వర్రావు, ఎస్సై వెంకటరెడ్డి ఎంజిఓ శాంతయ్యగిరదావర్ లు జోర్జెరెడ్డ్ సుజిత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు జీపీవో లు వున్నారు పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికీ అన్ని సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు

## గెలుపు దిశగా కాంగ్రెస్ అభ్యర్థి కేస్లీ

### రుద్రంపూర్ పంచాయతీలో విస్తృత ప్రచారం

కొత్తగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పంచాయతీ ఎన్నికల్లో గెలుపు దిశగా పయనిస్తున్నట్లు తెలుస్తోంది. రెండో విడత ఈ నెల 14 తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో చుంచుపల్లి మండలం నుండి రుద్రపూర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ కేస్లీ సోమవారం



ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అభ్యర్థుల ప్రచారానికి మద్దతుగా తాము సైతం అంటూ ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వేడుకుంటున్నారు.

## అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తాను...

### ప్రచారంలో గౌతమ్ పూర్ అభ్యర్థి బానోత్ అనూష

కొత్తగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని గౌతమ్ పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ అనూష అన్నారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి ఇంటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆమెకు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తలు, అనుబంధ సంగాల నాయకులూ ప్రచారం చేసారు. రాష్ట్రంతో పాటు పంచాయతీలు అభివృద్ధి పథంలో నడవాలంటే అది కాంగ్రెస్ అభ్యర్థుల ద్వారానే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోండి.. పంచాయతీలను మరింత అభివృద్ధి చేసుకోండి... అంటూ నినదించారు. పంచాయతీలను సమగ్ర అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రజలు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇస్తున్నారు.



# సారపాకలో చందూనాయక్ గెలుపే ఖాయం

**బీఆర్టీయూ అధ్యక్షుడు శంకర్ రెడ్డి సంపూర్ణ మద్దతు**

**స్వర్గీయ ధారావత్ రాజు నాయక్ బాటలోనే ప్రజా సేవ**

**సారపాక అభివృద్ధికి చందూనాయక్ అవసరం**

**ఐటీసీ కార్మికుల అండతో విజయపథంలో చందు నాయక్**

**సామాన్య ప్రజల మన్ననలు - సేవే ధ్యేయం డిసెంబర్ ॥ అభివృద్ధి ఓటు వేసే రోజు**

**ప్రజా సంక్షేమ పథకాలతో అందరి నమ్మకం గెల్చుకున్న నాయకుడు చందు నాయక్**

సారపాక ప్రభాతవార్త :



సారపాక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో, అభ్యర్థి ధారావత్ చందూనాయక్ విజయం లాంఛనమని బీఆర్టీయూ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి కొనియాడారు . సోమవారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ.. చందూనాయక్ ప్రజల నమ్మకం, శ్రద్ధతో ముందుకు సాగుతున్న నాయకుడు అని ప్రశంసించారు. చందూనాయక్ తండ్రి స్వర్గీయ ధారావత్ రాజు నాయక్ గ్రామ అభివృద్ధి కోసం చేసిన పోరాటం, ప్రజాసేవ అంతటా సారపాక ప్రజలకు గుర్తుండిందేనని పేర్కొన్నారు. ఆ బాటలోనే చందూనాయక్ ప్రజల సమస్యలకు నిలదొక్కుకుని, అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని కష్టపడి పనిచేస్తున్నారని చెప్పారు. ఐటీసీ పీయస్ పీడి గుర్తింపు సంఘానికి



చెందిన కార్మికులందరూ చందూనాయక్‌తో ఉన్నారని, 'సారపాక అభివృద్ధి!!చందూనాయక్ విజయం' అనే నినాదం ప్రజల్లో హోరెత్తు తోందని వెల్లడించారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చినా.. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ధ్యేయంగా, అందరితో కలసి నడుస్తున్న నాయకుడని వివరించారు. అభివృద్ధి ఏజెండాతో ముందుకు సాగగల సామర్థ్యమున్న అభ్యర్థి చందూనాయక్ ఒక్కరేనని హామీ ఇచ్చారు."సారపాక చందూనాయక్ చేతుల్లోనే భద్రండిసెంబర్ 11న ఓటు వేసేది !! అభివృద్ధికే!"అని శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ఏసీపీ వసుంధర యాదవ్

చింతకాని ప్రభాత వార్త డిసెంబర్ 9

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు... మండలంలో పాతర్లపాడు గ్రామం ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని



కోరారు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచించిన సమయంలోనే సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. సమావేశంలో ఏసీపీ సాంబరాజు, సిఐ వెంకటప్రసాద్, ఎస్సై పాల్గొన్నారు.

# నేతాజి మా ఇంటి బిడ్డ

**ఆదరించి గెలిపించండి అండగా ఉంటాం**

**నేరడ రోడ్ షోలో మల్లు నందిని, కూనంనేని**

చింతకాని ప్రభాత వార్త డిసెంబర్ 8

నేతాజీ మా ఇంటి బిడ్డ ఆదరించి గెలిపించండి అండగా ఉండి నేరడను అభివృద్ధి పథంలో నడిపిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నేరడ గ్రామపంచాయతీ సిపిఐ అభ్యర్థి దూసరి నేతాజీ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం నేరడ గ్రామంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, డిప్యూటీ సీఎం భట్టి సతీమణి మల్లు నందినీ విక్రమార్క. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షో లో కూనంనేని మాట్లాడుతూ నేతాజీ గెలుపుతోనే నేరడ అభివృద్ధి చెందుతుందని గ్రామాభివృద్దే ధ్యేయంగా



పనిచేసే నేతాజీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దాదాపు నేతాజీ గెలుపు ఖాయమైందని మంచి మెజార్టీ కోసం ఈ మూడు రోజులు అవిశ్రాంతంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. మల్లు నందిని మాట్లాడుతూ. అధికార పార్టీ బలవర్చిన సిపిఐ అభ్యర్థి నేతాజీ ని గెలిపిస్తే ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన అందరికీ అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. నేరడ గ్రామంతో తమకు ప్రత్యేక అనుభంధం ఉందని నేతాజీ మా ఇంటి బిడ్డ అని నేతాజీని భారీ మెజార్టీతో గెలిపిస్తే నేరడ అభివృద్ధి భాధ్యత తనదేనని వాగ్దానం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, నాయకులు మడుపల్లి భాస్కర్, మంకెన నాగేశ్వరరావు, మేడ నర్సయ్య కాంగ్రెస్, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## మెరుగైన వైద్య సేవలు అందించడానికే బస్తీ దవాఖాన

**సిబ్బంది సమయపాలన తప్పనిసరి**

**రిజిస్టర్లు,రికార్డులు ప్రతిరోజు ఆన్లైన్, ఆఫ్లైన్ లో అప్ డేట్ చేయాలి.**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**

**పలు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు**

ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 8(ప్రభాత వార్త)



ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే బస్తీ దావఖాణలు ఏర్పాటు చేశారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రామారావు అన్నారు. సోమవారం నగరం లోని పాండురంగాపురం బస్తీ దవాఖానను ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించాలని, సమయపాలన పాటించాలని, ప్రతిరోజు వచ్చే పేషంట్ల సంఖ్యను క్రమంగా పెంచాలని తెలిపారు. సికిల్ సెల్ పేషంట్లను గుర్తించి వారిని పోర్టల్ లో నమోదు చేయాలనీ, ప్రతినెలా వారికి తప్పనిసరి మందులను అందించాలని తెలిపారు. ఓ.పి, ల్యాబ్, ఏ.ఎన్.సి, డ్రగ్ స్టాక్, మెడిసిన్ ఇండెంట్, ఐ.పి, రెఫరల్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం యూ.పి.హెచ్.సి. మామిళ్లగూడెంను సందర్శించి వైద్య సేవలు,లాబోరేటరీ సేవలు, ఓ.పి. సేవలను పరిశీలించి డా.కృష్ణ చైతన్య కు తగు సలహాలు అందించారు. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీఫణి విధుల్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన, సమయానుకూలమైన ఆరోగ్య సేవలు అందేలా ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 8, ప్రభాత వార్త:

ఖమ్మంలోని వర్తక సంఘం భవనంలో జాతీయ స్థాయి కరాటే పోటీలను సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా వారు నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలకు దేశంలోని వివిధ ప్రాంతాల సుమారు 600 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలలో హార్వెస్ట్ పాఠశాల నుండి 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు అండర్ 12, అండర్ 14 విభాగాలలో కటా స్పైరింగ్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. అన్ని కేటగిరీలలో గోల్డ్ (6), సిల్వర్ (10), బ్రాంజ్ (4) మెడల్స్ సర్టిఫికెట్ కైవసం చేసుకోవడం జరిగిందని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం మాత్రమే కాకుండా, ధైర్యసాహసాలకు, శారీరక ధారుఢ్యానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. సుమన్ షూటోకాన్ అకాడమీ నిర్వాహకులు మాస్టర్ హన్షి డాక్టర్ జల్లెల శ్రీనివాసరావు (బ్లాక్ బెల్ట్, 8వ డాన్) కు ధన్యవాదాలు తెలియజేశారు.



## రఘునాథపాలెం మండల సస్యశ్యామలే లక్ష్యం

**ఎన్నికల ప్రచారంలో తుమ్మల యుగంధర్**

**పాల్గొన్న మానకొండ రాధా కిషోర్, యువజన నాయకులు,మహిళలు**

ఖమ్మం అర్బన్ డిసెంబర్ 8 (ప్రభాత వార్త)



ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలాన్ని సస్యశ్యామలం చేయడమే స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష ్యమని తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. రఘునాథపాలెం మండల పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ విస్తృత పర్యటన చేపట్టారు. కే.వి. బంజారా, రజబ్ ఆలీ నగర్, ఎన్.వి. బంజార, మూలగూడెం, పంగిడి, ఇర్లపూడి, బాధ్యతండ, పాపటపల్లి, జీ.కే. బంజార, వీ.ఆర్. బంజార, చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక వంటి గ్రామాలను సందర్శిస్తూ, గ్రామస్థులతో మాట్లాడినారు. ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ, రైతు బరోసా, రైతు బీమా, కల్యాణలక్ష్మి ్మ, శాదీముబారక్ ఆహార భద్రత కార్డులు/రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. అభ్యర్థులు ప్రజల మద్దతు పొందడానికి ఈ పథకాలను ఇంటింటికీ చేర్చి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలంటూ సూచించారు. ప్రజలు తమ ఓటుతో అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని, సత్యనిష్ఠతో పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. రఘునాథ పాలెం మండలా న్ని సస్యశ్యామలంగా మార్చే లక్ష ్యంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారని చెప్పారు. ఆయన నాయకత్వం లో రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభమై, బీడు భూములను పచ్చని పొలాలుగా మారుస్తోందని వివరించారు. ఈ ప్రాజెక్ట్ రైతుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వం తీసుకొచ్చే ప్రగతిశీల అడుగు అని ఆయన పేర్కొన్నారు. తుమ్మల కుటుంబం ఖమ్మం ప్రజల అభివృద్ధి కోసం మూడు తరాలుగా అంకితభావంతో సేవలంది స్తోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ సేవా యజ్ఞం మరింత బలంగా కొనసాగుతు ందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు మానుకొండ రాధా కిషోర్ , మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రైవేట్ వ్యక్తుల నోటీస్‌లు

**విచారణ కోరుతూ**

**కలెక్టర్ కు లబ్ధిదారుల వినతి**

ఖమ్మం అర్బన్,డిసెంబర్ 8(ప్రభాత వార్త)



జిల్లా కేంద్రం ఖమ్మంకు సమీపంలోని రఘునాథపాలెం మండలంలో గల పువ్వాడ ఉదయ నగర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళకు వందనపు రత్నకుమారి అనే మహిళ ఇది ప్రభుత్వ భూమి కాదని ఇది ప్రైవేట్ భూమి గా కోరుకుంటూ ఆ ఇళ్లను పొందిన లబ్ధిదారులకు ఆమె నోటీసులు పంపడంపై విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ సోమవారం లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.!!!కోయచిలక సర్వే నెంబరు 192!!!( 1 ) లో జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , ఒర్సు రంగమ్మ ,కాస బోయిన అలివేలు మంగమ్మ ,!!!బత్తుల నాగేంద్ర , చీమ!!!లనీలా లు ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వానికి!!!దరఖాస్తు చేసుకోగా ఇందులో!!!ఒర్సు!!!రంగమ్మ , కాస బోయిన అలివేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర లకు!!, దశాబ్దం క్రితమే!!!!ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , చీమల నీలా లకు రెండో విడతలో ఇల్లు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు.... అని!!!!!కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో లబ్ధిదారులు పేర్కొన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను ...ప్రభుత్వం పూర్తి సర్వే నిర్వహించి , ఈ భూమి ప్రభుత్వానిదే అని నిర్ధారించుకున్న అనంతరమే ప్లాట్లు చేసి , తాము కు!!!ఇచ్చిన తర్వాతనే తాము ఇళ్ల నిర్మాణాలను!!పూర్తిచేసుకుని , జీవిస్తున్నట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా వందనపు రత్నకుమారి అని ఆమె తనకు చెందిన స్థలంలో మీరు ఇల్లు కట్టుకున్నారని కోరుకుంటూ నోటీసులు పంపిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో ఆమెకు 150 గజాల స్థలం ప్రభుత్వ భూమిలోనే ఉందని , ఇక్కడ ఆమె ఇల్లు కట్టుకోకుండానే ఇంటి నెంబర్ ను (!!!అసైన్మెంట్ నెంబర్ 601 , ఇంటి నెంబరు 4!! 155 ను పొందించుకుందని , జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో లబ్ధిదారులు జోగు భాగ్యమ్మ, బత్తుల సుభద్ర , ఒర్సు రంగమ్మ , కాస బోయిన అలివేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర , చీమలనీలా ఆరోపించారు. ఆమె అన్ని విధాల అనర్హు రాలని , ఆమెకు కేటాయించిన ఇంటి నెంబర్ రద్దు చేయాలని, దీనిపై సమగ్ర విచారణ చేయించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి**

**అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం డిసెంబర్ 08, ప్రభాత వార్త:




1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిఅన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవినీతి నిరోధక వారోత్స వాలను పురస్కరించుకొని పోస్టర్ లను, అవినీతి నిర్మూలన నినాదంతో కూడిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జవాబుదారితనంతో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు అని, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డిఎస్పి వై. రమేష్, సీఐ బి. బాలాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయని

# కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలి

**నీతి నిజాయితీగా పనిచేసే సిపిఎం, బిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలి**

**గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిషన్ల డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

బోనకల్, ప్రభాతవార్త :

ఆరు గ్యారెంటీ పథకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజల ఓడించి నీతి నిజాయితీగా పనిచేసే సిపిఎం,బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి నిమ్మతోట శైలజ విజయాన్ని కాంక్షి స్తూ సోమవారం జరిగిన



సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 10 శాతం కమిషన్ల దారుడిగా పేరు సంపాదించారని ఆయన ఎద్దేవా చేశారు. కమిషన్ల లేనిదే డిప్యూటీ సీఎం చేసిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయటం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆరు గ్యారెంటీ పథకాలలో కేవలం ఉచిత బస్సు మాత్రమే అమలు జరుగుతుందని, మిగిలిన పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. అభివృద్ధి అంటే కమిషన్ల కాదని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం అన్నారు. అక్కడక్కడ కొన్ని అభివృద్ధి పనులు చేసి తామే అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ప్రజలు వాస్తవాలను గమనించి నీతి, నిజాయితీగా గ్రామాభివృద్ధికి పాటుపడే బీఆర్ఎస్ బలపరిచిన నిమ్మతోట శైలజను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అధికారం పేరుతో అధికార పార్టీ అభ్యర్థులు బెదిరింపులకు దిగుతున్నారని ఓటర్లు తమకు అండగా ఉండే నిమ్మ తోట శైలజాను గెలిపించాలని కోరారు. నిమ్మతోట శైలజ పై ఎటువంటి వివాదాలు లేవని మంచి మనిషి అని అటువంటి వ్యక్తిని గెలిపించుకోవాలని కోరారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసపు వాగ్దానాలను ప్రజలకు వివరించాలని బి ఆర్ఎస్, సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్, సీపీఎం నాయకులు కార్యకర్తలు, సానుభూతిపరులు కలిసికట్టుగా శైలజ గెలుపు కోసం అరమరకలు లేకుండా సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం సర్పంచ్ అభ్యర్థి నిమ్మతోట శైలజ, నిమ్మ తోట రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గరపాకుల రామకృష్ణ, సిపిఎం, బీఆర్ఎస్ నాయకులు నిమ్మతోట ఖాన, నీలకంఠం రాము, సావిటి పెద్ద లింగయ్య, నర్సింగుల వరుణ్, నిమ్మతోట రవి, పిలేం దేవేందర్, వార్డు అభ్యర్థులు చావలమడుగు స్వరూప, నిమ్మతోట మంగమ్మ, ముంగి వెంకన్న, అల్లిక రంగయ్య, అవునూరి గోపిరాజు, గోళ్ళ పరుశురాం, శీలం వీరభద్రం, మెట్టెల వీరయ్య, మెట్టెల కృష్ణ, బోడెపుడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

**మణుగూరులోపోలీసుల కవాతు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8:




మణుగూరులో గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఓటు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు డీ ఎస్పీ వి.రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ధైర్యం, భరోసా కల్పించడం కోసమే పోలీస్ కవాతు నిర్వహిస్తున్నామని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో మణుగూరు, ఏడూళ్లబయ్యారం, అశ్వా పురం సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు నగేష్ కుమార్, శ్రావణ్ కుమార్, రాజేష్, ఏఎస్సైలు శాంతి, జ్యోతి, రామచంద్రారెడ్డి , నిరోష, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

పినపాక,ప్రభాత వార్డిసెంబర్ 08.



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు ఉపయోగించుకున్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటును ముఖ్యంగా సర్వీస్ ఓటర్లు (సైన్యం,పోలీసు సిబ్బంది) ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్లు వినియోగించుకుంటున్నారని ఎంపీడీవో,జిల్లా ఎన్నికల సహాయ అధికారి సంకీర్త్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నట్లుగా అయన తెలిపారు.ఈసీ నియమ నిబంధన ప్రకారం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా అయన తెలిపారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

గార్ల, డిసెంబర్8,ప్రభాతవార్త:



మండలంలోని నిర్మల హైస్కూల్లో రెండు రోజుల పాటు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన అండర్ 19రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్-2025 పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన బాలురు, బాలికల జట్లు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ప్రతి మ్యాచ్ క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంతో సాగిన మ్యాచ్‌లు క్రీడాభిమానులను అలరించాయి. అండర్19 విభాగంలో బాస్కెట్‌బాల్ బాలుర, బాలికల మొదటి విజేతగా రంగారెడ్డి జిల్లా విజయం సాధించగా, ద్వితీయ విజేతగా బాలుర విభాగంలో నిజమాబాద్, బాలికల విభాగంలో హైద్రాబాద్ జట్లు గెలుపొందాయి. విజేతలుగా నిలిచిన జట్లుకు ప్రిన్సిపల్ జెన్సి బహుమతులు ప్రధానం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలు ఘనంగా ముగించడానికి సహకరించిన జోనల్ సెక్రటరీ గుగులోతు శ్రీను, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐలయ్య, డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, పవన్, శేఖర్, ఫిజికల్ డైరెక్టర్స్, రెఫరీలను, కోచ్‌లను, వాలంటీర్లను ఉపాధ్యాయులను అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ స్మిత, జయశంకర్, ప్రతాపరెడ్డి, కుమారస్వామి, విజయ్‌చందర్, పద్మ, సుందర్‌కుమార్, కళ్యాణి, శ్రీను, హరి, శివకృష్ణ, సురేందర్, జోబి సిస్టర్స్, లిస్సి సెలైన్, ప్రవీణ్, నరేష్, రవి, బాలస్వామి, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు అరికట్టాలి

**ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అలెం కోటి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8:

ఈ నెల 11న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు పూర్తయ్యే వరకు మణుగూరులో అన్ని గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలను అరికట్టా లని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు అలెం కోటి అన్నారు. అయన సోమవారం మణుగూలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎన్నికల అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొందరు స్వార్థపరులు తమ రాజకీయ లబ్ధి కోసం స్వతంత్ర అభ్యర్థుల వాల్ పోస్టర్ల ను చింపేస్తున్నారని అన్నారు. కొత్త అభ్యర్థికి అవకాశం ఇవ్వండని. అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంపకాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాని అన్నారు. ముఖ్యంగా గ్రామా ల్లో గొడవలు జరుగుతున్నాయని మణుగూరు మండలం లోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు అయ్యేవరకు బెల్ట్ షాపులు మూసివేయాలని ఎక్సైజ్, పోలీస్, రెవిన్యూ అధికారులతో పాటు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు అయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో అలెం స్వరూప,కళ్యాణి, కవిత, అరుణ, రేవతి లు పాల్గొన్నారు.



## అభ్యర్థుల సభలకు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

**తాసిల్దార్ గోపాలకృష్ణ**

పినపాక,ప్రభాత వార్త,డిసెంబర్ 08.



స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాలు కొనసాగుతున్న నేపథ్యంలో అభ్యర్థులకు సంబందించిన సభలు,ర్యాలీలకు కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని మండల తాసిల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో అయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ర్యాలీలు, సభలు,సమావేశాలకు రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఆయా పార్టీల నేతలు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రచారాలు నిర్వహించుకొంటూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

## దొంగతనంపై కేసు నమోదు

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్8,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని దొంగతనంపై కేసు నమోదు అయినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వారు తెలిపిన వివరాల ప్రకారం రాజోలు గ్రామానికి చెందిన భూక్య పవన్ స్థానిక బంధం చెరువు వద్ద మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 6న బాధితుడు షాప్‌లో రూ.3వేలు ఉంచి షాప్ మూసివేసి ఇంటికి వెళ్లాడు. 7న ఆదివారం కావడంతో షాప్‌కు రాకుండా 8వ తేదీన ఉదయం వచ్చి షాప్ తెరిచి పరిశీలించగా షాప్ వెనుకభాగంలో వెంటిలేటర్ పగులగొట్టి ఉన్నట్లు గమనించాడు. లోపల చూడగా మొబైల్‌ఫోన్స్ అన్ని ఉండగా కౌంటర్‌లో ఉంచిన 3వేలు కనబడలేదు. షాప్‌లో దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

## పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 8, ప్రభాత వార్త:**
సింగరేణి పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము లో సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ ఇల్లందు ఏరియా డీజీఎం పర్సనల్ అజ్మీరా తుకారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులకి విద్యార్థి యొక్క భవిష్యత్తు కోసం రాబోయే యస్. యస్. సి. పరీక్షల ఫలితాలు వరకు తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఉపాధ్యాయులకు సహకారంగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలని విద్యార్థులు చేస్తున్నారా లేదా గమనిస్తూ పాఠశాలకు అనుసంధానంగా ఉండాలని కోరారు భవిష్యత్తులో మంచి జీవితం కోసం పునాదిగా పదో తరగతి ఫలితం ఉపయోగపడుతుందని తెలియజేస్తూ సింగరేణి పాఠశాలలో పదో తరగతి



బోధిస్తున్న ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు చేస్తూ ప్రతి విద్యార్థిని అడాప్షన్ చేసుకొని ప్రత్యేక తరగతుల్లో వెనకబడిన వారికి ప్రత్యేకంగా బోధించాలని కోరారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు పదో తరగతి క్లాస్ టీచర్లు, బి రవీందర్ , టి. జోష్న ,టి. ఉష ,స్టాఫ్ సెక్రెటరీ ఏ శ్రీనివాసరావు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## యం.వి.టి.సి లో 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 8, ప్రభాత వార్త:**
సింగరేణి ఇల్లందు ఏరియా లో 56వ వార్షిక భద్రత పక్షోత్సవాలు 2025 (08.12.2025 నుండి 14.12.2025) వరకు జరుగు వార్షిక రక్షణ పక్షోత్సవాలను యస్.ఓ.టు జి.యం డి. రామస్వామి, సేఫ్టీ అధికారి సి.ఆర్.బి. ప్రసాద్ రావు సమక్షంలో సోమవారం యం.వి.టి.సి. లో ప్రారంభించినారు. ముందుగా వి.జి. కోటి రెడ్డి కన్వీనర్ (యస్.ఓ.టు జి.యం, కొత్తగూడెం) వారు రక్షణ జెండా ఆవిష్కరించి, అధికారులు ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి మోడల్ రూమ్, లైబ్రరీ,



యోగా రూమ్, గ్యాస్ రూమ్,అండర్ గ్రౌండ్ గ్యాలరీస్, తరగతి గదులు, రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలోఇతర కమిటీసభ్యులు వి.వెంకట రాజు, వి.వి. మధుకర్, యం.వి.టి.సి మేనేజర్ మహేశ్వర్ రావు, విజయ కుమార్, జ్యోతిర్మయి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డోర్నకల్ అధ్యక్ష మండలం స్థాయి పోటీలలో ఇల్లందు కోలాటం బృందం కు ప్రథమ స్థానం.

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 8, ప్రభాత వార్త:**
ఇల్లందు కోలాటం టీంకు డోర్నకల్ బిషప్ అభినందనలు తెలిపారు. మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో దక్షిణ భారత సంఘం డోర్నకల్ అధ్యక్ష మండలం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు డోర్నకల్ కమిటీ హాల్ నందు జరిగిన ఈ పోటీలలో ఇల్లందు కు చెందిన పాశం రాజా రోహిత్ కోలాట బృందం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కు మొదటి బహుమతి వాసం చేసుకున్నారు ఈ బహుమతిని తండ్రి బిషప్ రెవరెండ్ కే పద్మారావు చేతుల మీదుగా కోలాట



బృందం బహుమతులను అందుకున్నారు మొదటి స్థానంలో నిలిచిన ఈ కోలాట బృందం ను ఆయన అభినందించారు పాశం రాజా రోహిత్ కోలాట బృందంలో తరుణ్, బబ్లు, రిక్కీ, జెస్సి, రీనా ,ప్రియాంక మేఘన కోలాటం ఆడారు

## ఇల్లందు విద్యుత్ శాఖలో అరుదైన ఘనత

**-ఏడీ కోటేశ్వరరావు నేరుగా డివిజనల్ ఇంజనీర్‌గా పదోన్నతి**

**ఇల్లందు, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**
ఇల్లందు విద్యుత్ డివిజన్‌లో గత మూడేళ్లుగా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీ)గా విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి అపార మన్ననలు అందుకున్న ఏడీ కోటేశ్వరరావు అరుదైన గౌరవాన్ని సాధించారు. ఆయన ఏడీ స్థాయి నుంచి నేరుగా డివిజనల్ ఇంజనీర్ (డీఈ)గా పదోన్నతి పొందడం విశేషం. ఈ పదోన్నతితో ఆయన మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. సాధారణంగా అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ స్థాయి నుంచి డివిజనల్ ఇంజనీర్‌గా నేరుగా పదోన్నతి లభించడం తెలంగాణ విద్యుత్ శాఖలో చాలా అరుదు. కోటేశ్వరరావు అద్భుత పనితీరు, సమస్యల పరిష్కార ఔత్సాహికత, సిబ్బందితో సమన్వయం కారణంగా ఈ అవకాశం దక్కిందని సహోద్యోగులు కొనియాడుతున్నారు. ఘనంగా వీడ్కోలు – సన్మానంకోటేశ్వరరావు బదిలీ సందర్భంగా ఇల్లందు విద్యుత్ కార్యాలయంలో ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై, కోటేశ్వరరావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఈ మహేందర్ మాట్లాడుతూ కోటేశ్వరరావు పనితీరు అందరికీ ఆదర్శమని, ఆయన పదోన్నతి ఇల్లందు డివిజన్‌కే కాకుండా మొత్తం విద్యుత్ శాఖకు గర్వకారణం అని పేర్కొన్నారు.నూతన ఏడీగా కె. రామారావు బాధ్యతలు స్వీకరకోటేశ్వరరావు బదిలీ అనంతరం ఆయన



స్థానంలో కె. రామారావు ఇల్లందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. నూతన ఏడీకి అధికారులు, సిబ్బంది హార్దిక స్వాగతం పలికారు. ఇల్లందు ప్రాంత విద్యుత్ సరఫరా కొత్త నాయకత్వంలోనూ సజావుగా సాగాలని సిబ్బంది ఆకాంక్షించారు.కోటేశ్వరరావు పదోన్నతి, బదిలీతో ఇల్లందు విద్యుత్ శాఖలో సంబరాలు నెలకొన్నాయి. ఆయన కొత్త పదవిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని సహచరులు హృదయపూర్వకంగా కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ఇంజనీర్ మహేందర్, డివిజన్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రంగస్వామి, సబ్ ఇంజనీర్ ఎస్ కే నజీర్, కాంట్రాక్టర్. జరుపుల. రాజ్ కుమార్, గోపి, రాము, రమేష్, రత్న కుమార్, బానోత్ రాజేందర్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమయం లేదు మిత్రమా. శరణమా రణమా

**తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త**
రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికలలో 24 గంటలతో ప్రచార సమయం ముగియడంతో గ్రామాలలో సర్పంచ్ పోటీలో నిలబడిన అభ్యర్థులు బిజీబిజీగా ఎవరికి ఈ వారే యమునా తీరే అన్న విధంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 11న జరగనున్న మొదటి విడత ఎన్నికలకు గ్రామాలలో ఇప్పటికే ఎన్నికల వేడితో ప్రతి గ్రామంలో ఎక్కడికి వెళ్లిన ఈ గల్లీకి వెళ్లిన రాజకీయ నాయకులు ఓటర్ల సందడితో జనాలు కనపడుతున్నారు ఇప్పటికే రాజకీయ నాయకులు అధికార పక్షం మరియు ప్రతిపక్షం నాయకులలో మా అభ్యర్థి గెలువు మేమే గెలువు అనే లక్ష్యంతో ముందుకు పోతున్నారు గత వారం రోజులుగా సాగుతున్న ఈ ఎన్నికల సందడి మరో 24 గంటలలో ముగియడంతో ఎవరికి వారే ప్రచార బిజీలో మునిగిపోయారు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఉదయం సాయంత్రం అనే వ్యత్యాసం లేకుండా బావుల వద్దకు వడ్ల కల్లాల వద్దకు వెళ్లి అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు అదే కాకుండా ఇప్పటికే పట్టణాలకు వలసకు వెళ్లిన ఓటర్ల కాడికి వెళ్లి ప్రచారం చేసి నా గుర్తు ఇది అని చెప్పి గ్రామాలకు చేరుకుని గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు బుధవారం రాత్రి హైదరాబాదులో ఉన్న ఓటర్లను రావడానికి వాళ్లకు ఖర్చులకు ఇచ్చి అక్కడ ఒక మనిషికి అప్పజెప్పుకొని ఎవరికి వారు వచ్చారు అదే క్రమంలో గ్రామాలలో ఎన్నికల వాతావరణం వేడెక్కాయి వార్డు సభ్యుల కానుండి మొదలుకొని ప్రతి ఒక్కరు గ్రామాలలో ప్రచార ఊర్లో ముందుకు సాగుతున్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం ఇద్దరికి మూడేళ్లు కఠిన కారాగార శిక్ష

**ఇల్లందు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**
సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకులను నమ్మించి లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన కేసులో ఇద్దరు నిందితులకు ఇల్లందు ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2016లో సిలువేరు సదానందం, సిలువేరు రమేష్ అలియాస్ మచ్చ వెంకన్న అనే ఇద్దరూ సింగరేణి కంపెనీలోఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నుంచి డబ్బులు ఎగరేసుకున్నారు. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు అడిగిన బాధితులను చంపుతామని బెదిరించారు.వాదోపవాదాలు విన్న ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సోమవారం నేరం రుజువైనందున నిందితులకి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు.కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగి అనిల్ కుమార్ వాదనలు వినిపించగా, పీసీ పోషాలు, హోంగార్డులు అనంతరాములు, అశోక్‌లు సహకరించారు.

## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన అక్కిరాజు

**ఇల్లందు, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**
డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవీ ప్రసన్నను సోమవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అక్కిరాజు గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించినట్లు అక్కిరాజు గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతలపూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల కోసం సహకరించండి

**టేకులపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి లు కోరారు. ఎన్నికల కోడ్, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం సంపత్ నగర్ లో తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న వివిధ పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్తలతో డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. సమస్యాత్మక అంశాలపై పోలీసులు నిఘా ఉంచారని, అందరూ బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 08 (ప్రభాత వార్త)**
గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నేపథ్యంలో, మండల పరిధిలో గుర్తించిన 29 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వేణుమాధవరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎంపీడీఓ యూసఫ్, అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు, తహసీల్దార్ శ్రీకాంత్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.అధికారులు జాజిరెడ్డిగూడెం, అడివెంల, కుంచమర్తి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ వ్యవస్థ, లైటింగ్, తాగునీటి సదుపాయం, మహిళలు మరియు వృద్ధ ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,పంచాయతీ ఎన్నిక శాంతియుతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలియజేశారు.

# కాంగ్రెస్ పథకాలే అభ్యర్థుల విజయానికి పునాదులు: ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):
కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలే అభ్యర్థుల విజయానికి పునాదులు అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. అశ్వారావుపేట మండలంలో ఈ నెల 14వ తేదీన జరగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని సోమవారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలను సందర్శించారు. ప్రతి గ్రామంలో జరిగిన ప్రత్యేక సమావేశాలలో ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎన్నికలలో విజయం కోసం అనుసరించాల్సిన



ముఖ్యమైన వ్యూహాలను, ఇతర అంశాలను వివరించారు. గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రూ.2లక్షల లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల గృహ వినియోగ ఉచిత విద్యుత్, వ్యవసాయ ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్, సెంటర్ లైటింగ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, సిసి డ్రైనేజీలు, బిటి రహదారులు, పంట పొలాలకు గ్రావెల్ రోడ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా హైమాస్ట్ లైటింగ్ వ్యవస్థ, విద్యా ప్రమాణాల మెరుగుదలకు మౌలిక వసతుల కల్పన, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీకి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షల కు పెంపు,



వైద్యరంగంపై ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం, ఉచిత వైద్యం, చెరువుల పునరుద్ధరణ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు తీసుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ అందించే పథకాలను అభ్యర్థులు విజయానికి పునాదులుగా మార్చుకోవాలని నాయకులకు సూచించారు. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే రాకతో రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, తుమ్మా రాంబాబు, కాంగ్రెస్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి ఓటు అమ్మబడదు!

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):
మా ఇంటి ఓటు అమ్మబడదు అంటూ ఓ యువకుడు తన ఇంటిగేటుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది. ఓటు విలువను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని చాటిచెబుతూ ఇంటి గేటుకే ప్రత్యేకంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలిచాడు. మండలంలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన గడ్డం పుల్లారావు లక్ష్మి దంపతుల తనయుడు గడ్డం సతీష్ గౌడ్ ఈ వినూత్న నిరసనను చేపట్టారు. సాధారణంగా ప్రజలు తమ ఇంటి గేట్లపై శుభకార్యాల వివరాలు, దుకాణం బోర్డులు పెట్టడం చూస్తుంటాం కానీ, సతీష్ గౌడ్ ఏకంగా తమ ఇంటి ప్రధాన గేటుకు "మా ఇంటి ఓటు అమ్మబడదు!" అనే సందేశంతో కూడిన ఫ్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలో కేవలం నిరసన సందేశం మాత్రమే కాకుండా అంబేద్కర్ ఆశయాన్ని ప్రతిబింబిస్తూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపే స్పష్టమైన సందేశాన్ని కూడా ముద్రించారు "ఓటు హక్కు ద్వారానే మనం పాలకులమవుతాము. దానిని తెలివిగా ఉపయోగించాలి. ఓటు అమ్ముకుంటే, మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకున్నట్లు అవుతుంది. మంచి నాయకుడిని ఎంచుకోవాల్సిన బాధ్యత మన అందరిది అని పేర్కొనడం జరిగింది.



# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: డీఎస్పీ

## లక్ష్మీదేవిపల్లి లో పోలీసుల కవాతు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):
ఈనెల 17న జరగనున్న మూడో విడుత పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని డీఎస్పీ రెహమాన్ కోరారు. పంచాయితీ ఎన్నికలపై




అవగాహన కల్పిస్తూ సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కవాతు ముర్రేడువాగు బతుకమ్మ ఘాటు నుంచి ప్రారంభమై మండలంలోని చాతకొండ క్రాస్ రోడ్ కూడలి వరకు సాగింది. ఓటర్లకు తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని భరోసా కల్పించారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలను ఎవరు అతిక్రమించరాదని. దుష్పర్యలకు కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పోలీసు కవాతులో సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్. ప్రతాప్ , లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి . ఇతర ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థిర పరిశీలన బృందం చురుకుగా పనిచేయాలి...

### ఎన్నికల అబ్జర్వర్ లావణ్య

అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 08,(ప్రభాతవార్త):
గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎస్ఎస్టి చెక్ పోస్టు ఎన్నికల అబ్జర్వర్ లావణ్య సోమవారం సందర్శించారు.ఎన్నికల వ్యయాల పర్యవేక్షణలో భాగంగా పెంట్లం గ్రామంలోని స్థిర పరిశీలన బృందం చురుకుగా పనిచేయాలన్నారు.నగదు,మద్యం,విలువైన వస్తువుల తరలింపులను తనిఖీ



చేసి కట్టడి చేయాలని.ప్రతీ తనిఖీని తప్పనిసరిగా నమోదు చేయాలని అబ్జర్వర్ లావణ్య ఆదేశించారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే ఎటువంటి చర్యలనైనా తక్షణమే నివేదించాలన్నారు.ఎన్నికల వ్యయాల పట్ల పూర్తి పారదర్శకత పాటించాలని.ఖర్చుల నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఎన్నికల వ్యయాల పత్రాలను విధి విధానాలకు అనుగుణంగా నిర్వహించి.నిర్దిష్ట సమయానికి సమర్పించాలన్నారు.ఎస్ఎస్టిలో అధికారి ప్రశాంత్,పోలీస్ కానిస్టేబుల్ రామస్వామి ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):
జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ



ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## మా మద్దతు పగడాలకే తెలుగుదేశం పార్టీ నాయకులు

దమ్మపేట రూరల్ డిసెంబర్ 8 (ప్రభాత వార్త :
దమ్మపేట మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పగడాల రమాదేవికి మా మద్దతు అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గద్దిపాటి సత్యం, ఊకే కుమారి,మోహన్, కృష్ణమూర్తి మాట్లాడుతూ దమ్మపేట గ్రామపంచాయతీ



ఎన్నికలలో సిపిఐ, ప్రజా పంథా మాస్ లైన్, జనసేన పార్టీ లు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని పగడాల రమాదేవికి మద్దతు తెలుపుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుగా పనిచేస్తున్న వ్యక్తి తమ స్వలాభాల కోసం పార్టీ శ్రేణులను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలతో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర తో మాట్లాడామని దమ్మపేట తెలుగుదేశం పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తను ఎవరికి సూచన చేయలేదని, తనకు దమ్మపేట తెలుగుదేశం పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు తనకు సమాచారము లేదని కట్రం స్వామి దొర తెలిపారన్నారు.త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులతో మాట్లాడుతానని తెలియజేశారన్నారు. కాబట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆలోచించి ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పారుపల్లి భద్రం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):
మండలంలోని నారం వారిగూడెం కాలనీలో కొద్ది రోజుల కిందట భూవివాదంలో దాడికి గురై గాయపడి చికిత్స పొందుతున్న మంగ వెంకటేశ్వరరావు, మంగా గణేష్‌లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పరామర్శించారు. నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబులతో కలిసి వారిని పరామర్శించిన జారె భూ వివాదం పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మీకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా అండగా ఉంటుంది అని ధైర్యంగా ఉండాలని, ఏదైనా అవసరం ఉంటే నన్ను సంప్రదించాలని వారికి ఆయన భరోసా ఇచ్చారు. వీరితో పాటు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అధికారాలు..విధులేంటో తెలుసా.?

**ఏన్కూరు,డిసెంబర్ 08, ప్రభాత వార్త**

:స్థానిక సంస్థల ఎన్నికలు..గ్రామాలలో ఎన్నికల హడావుడి నెలకొంది.అయితే సర్పంచ్ అధికారా లేమిటి ? నిర్వహించాల్సిన నిధులు ఏంటని విషయాన్ని సర్పంచ్ గా బరిలో ఉన్న అభ్యర్థులకు తెలుసా? గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది.మూడో విడత పోలింగ్ కేంద్రాల్లో జరిగే గ్రామాలలో ఉదయం..సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు వారి అ నుచరులు వీధులలో ఇంటింటికి తిరుగుతూ..ఓట్లు అభ్యర్థిస్తున్నారు.పంచా యతీ రాజ్ చట్టం సర్పంచుల అధికారాలతో పాటు..వారు నిర్వహించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింది.వీధి నిర్వహణలో సర్పంచులకు విశేష అధికారాలు కట్టబెట్టింది.ఆ కారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీలు లేకు ్డా రక్షణ సైతం కల్పించింది.సర్పంచులు ఇవి చేయాల్సిందే.. సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు..బావుల మరమ్మతులు..పూడికతీత..జనన మరణాల నమోదు..వ్యాధుల నివారణకు చర్యలు..స్మశాన వాటికల ని ర్వహణ..అనాథ శవాలదహన సంస్కారాలు..పశువుల దొడ్ల ఏర్పాటు..ధర్మ శాలలు..అతిథి గృహాల నిర్మాణము..నిర్వహణ..పంచాయతీ భవనాల నిర్మా ణము..మరమ్మతులు..పంచాయతీ రోడ్లు..కలవాట్లు నిర్వహణ..మురుగుకా లువల నిర్మాణం..మరమ్మతులు..వీధులు శుభ్రం చేయించడం..వీధి దీపాలు ఏర్పాటు చేయడం వంటి నిర్వహణ గ్రామస్థాయి గ్రంథాలయాల ఏర్పాటు.. వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాల నిర్వహణ..సహకార వ్యవసాయాన్ని ప్రోత్స హించడం..జాతరలు నిర్వహణ..ప్రకృతి వైపరీత్యాల లో సహాయం..కులమత విచక్షణ లేకుండా జీవనం గడిపేలా గ్రామస్తులను ప్రోత్స హించడం. సర్పంచుల అధికారాలు ఇవే.. ప్రజా ప్రయోజనాలు దృశ్య గ్రామాలలో ఏ పనైనా వెంటనే చేపట్టే అధికారం స ర్పంచ్ లకు ఉంటుంది.గ్రామ పంచాయతీల నిర్వహణ అధికారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.అయితే గ్రామ పంచాయితీ దస్త్రాలు పరిశీలన..త నిఖీ అధికారం..గ్రామ పరిధికి సంబంధించిన ఏ సమాచారైన తెప్పించుకోవచ్చు.ఈవో..గ్రామపంచాయతీ కార్యదర్శి..తదితర సిబ్బంది కార్యకలాపాలపై సర్పంచ్ అజమాయిషి ఖాళీ అయిన..ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించే బాధ్యత కూడా సర్పంచ్ కే ఉంటుంది.గ్రామపంచాయతీ నిధులు..డ్రా..పారిశుద్ధ్య పనులు కేటాయింపు..మైనర్ గ్రామపంచాయతీలో రూ.1 లక్ష..మేజర్ గ్రామపంచాయతీలో రూ.2 లక్షలు విలువైన పనులకు పాలనాపరమైన అను మతులు మంజూరు చేయవచ్చు..ఇవే సర్పంచుల విధి విధానాలు..కొందరి వాగ్దానాలు సర్పంచులు చేయలేని..వాగ్దానాలు కూడా ఇస్తున్నారు.ఇచ్చిన వాగ్దానాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.

# మద్యం తాగి గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవు

### నేటి సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలు

### ఎస్ఐ పుష్పాల రామారావు



వైరా టౌన్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త) మద్యం తాగి గొడవలు సృష్టిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు, స్థానిక సంస్థలు ఎన్నికల నేపథ్యంలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించడం కానీ గొడవలు పెట్టడం గాని చేయవద్దని ఆయన సూచించారు. మంగళవారం సాయంత్రం నుండి ఈ నెల 11 సాయంత్రం వరకు వైరా మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరు నిబంధనలో అతిక్రమించోద్దని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని అలాకాకుండా మద్యం మత్తులో గొడవలకు కారణం అయితే అలాంటి వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా 144 సెక్షన్ నిబంధనలను అతిక్రమించిన చర్యలు తప్పవు అన్నారు. మత్తుకు బానిస కావడం మీ జీవితానికి ప్రమాదం అని మత్తు అనేది మీ ఆరోగ్యతోపాటు మీ జీవితాన్ని కూడా పూర్తిగా పాడు చేస్తుందని మీకున్న బందలను కూడా దూరం చేస్తుందని తెలిపారు. ఎప్పటికప్పుడు పోలీసులు నీకు ఉంటుందని ఎక్కడైనా మద్యం తాగి పట్టుబడ్డ కేసు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా విధులకు ఆటంకం కలిగించిన చర్యలు తప్పవని ఎస్ఐ రామారావు తెలిపారు.

## బిఆర్ఎస్, సిపిఎం, తెలుగుదేశం ,బిజెపి , జనసేన బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్సీతాతా మధు

**వైరా రూరల్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త )**



వైరా మండలంలో తాటిపూడి గొల్లపూడి గ్రామాల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు వైరా నియోజకవర్గ సిపిఎం కార్యదర్శి భుక్య వీరభద్రం తో కలిసి పర్యటించారు .ఈ సందర్భంగా తాటిపూడి గ్రామంలో బిఆర్ఎస్ బిఆర్ఎస్ సిపిఎం తెలుగుదేశం మద్దతు పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి భట్ట భద్రయ్యను గెలిపించాలని ఆయన కోరారు, అదేవిధంగా గొల్లపూడి గ్రామంలో బిఆర్ఎస్ తెలుగుదేశం బిజెపి జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి బాణాల వెంకటేశ్వర్లు గెలుపు కాంక్షిస్తూ వారి ప్రచారం నిర్వహించారు, అష్టగుర్తిలో సిపిఎం కంచర్ల అనిత అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల పేరుతో ప్రజల్ని మోసం చేసిందని మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చడం విఫలమైందని అన్నారు. బిఆర్ఎస్ సీపీఎం తెలుగుదేశం బిజెపి జనసేన బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణర్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మద్దెల రవి ,మాదినేని ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి ,నూకల వాసు మిట్టపల్లి సత్యంబాబు,ఏదునూరి శ్రీను తాటిపూడి సర్పంచ్ అభ్యర్థి భర్త భద్రయ్య, గొల్లపూడి సర్పంచ్ అభ్యర్థి బాణాల వెంకటేశ్వర్లు, అష్ణగుర్తి సర్పంచ్ అభ్యర్థి కంచేర్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఊరొచ్చి ఓటేయన్నా..వలస ఓటర్ల పై అభ్యర్థుల ఫోకస్.

**.ఏన్కూరు,డిసెంబర్ 08, ప్రభాత వార్త**

:స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి పోటీ చేయాలని.. నిర్ణయించుకున్న అభ్యర్థులు మొదటి నుంచి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తు న్నారు.నామినేషన్ ఉపసంహరణ అనంతరం అభ్యర్థులు వలస ఓటర్లపై ఫో కస్ పెట్టారు.ఇతర ప్రాంతాలలో ఉంటున్న ఓటర్ల పోలింగ్ రోజుకు రప్పించేం దుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.గ్రామాలలో ఎక్కడ చూసినా పం చాయతీ ఎన్నికల సందడే..ఈసారి ఎన్నికలలో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది..సాం ప్రదాయ పద్ధతులతో అటు ఆధునిక సాంకేతికతను(మొబైల్ ఫోన్లు..వాట్స ప్)అభ్యర్థులు తమ ప్రచారానికి ప్రధాని వేదికగా మార్చుకున్నారు..ముఖ్యం గా ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లను ప్రసన్నం చే సుకునేందుకు అభ్యర్థులు..వారి బృందాలు చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరం గా మారాయి.అన్నా తప్పక రావాలి..అక్క నీ ఓటు చాలా ముఖ్యం..అంటూ అభ్యర్థులు స్వయంగా లేదా..తమ ప్రతినిధుల ద్వారా వలస ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు.ఏళ్ల తరబడి పలకరించని బంధుత్వాలను..పాత పరిచయాలను గుర్తుచేస్తూ ఆప్యాయంగా పలకరిస్తున్నారు.మీరు గ్రామానికి వచ్చి ఓటు వేసి పోవాలని అభ్యర్థిస్తున్నారు. ఇందులో ఆర్థిక పరమైన హామీలు కూడా జోడు అవుతున్నాయి.మీ బస్సు చార్జీలు..ఇతర ప్రయాణ ఖర్చులు అన్ని మేము చూసుకుంటాము.. అని హామీ ఇస్తున్నారు.అంతటితో ఆగకుండా..కొందరు అభ్యర్థులు తమ వాగ్దానాన్ని నెరవేరుస్తూ..ఓటర్ల ప్రయాణ ఖర్చులను..మరి కొంత అదనపు మొత్తాన్ని కూడా ఫోన్ పే..గూగుల్ పే వంటి..ఆన్ లైన్ చెల్లిం పులు ద్వారా నేరుగా పంపిస్తున్నారు. ఈ ఎన్నికలవేళ మొబైల్ ఫోన్లు అత్యంత ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.అభ్య ర్థులు వారి ఏజెంట్లకు ఫోన్ లేకుండా ఏపని కానీ పరిస్థితి నెలకొంది.




## రాజ్యలక్ష్మికి నివాళులర్పించిన మల్లి బాబుయాదవ్



**కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: .**

కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబడిపూడి రంగయ్య సతీమణి అంబడిపూడి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం జరిగిన ఆమె దశ దినకర్మ కార్యక్రమాలకు మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రంగ య్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు కు చేసుకుని,వారి సహ ధర్మచారిణిగా కు టుంబ బాధ్యతలు నిర్వర్తించి స్వర్గస్తుల య్యారని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చే కూరాలని ప్రార్థించారు.వారి కుమారుడు సుధాకర్ రావు వారి కుటుంబానికి ప్రగా ఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,బానోత్ నరసింహ నాయక్,గుంటుపల్లి శోభన్ బాబు, పసుమర్తి రామచంద్రయ్య,మాగం వెంకటేశ్వర్లు, మల్లెల అనంతరాములు, శబరి నాథ్,బత్తుల ఉపేందర్,పల్లె వెంక టనారాయణ,షేక్ ఫతే మహమ్మద్,కొమ్మి నేని శ్రీనివాసరావు,ధనియాకుల మాధవ రావు, చంద్రశేఖర్, కటకం శ్రీనివాసరావు అంబడిపూడి పకీరయ్య,జక్కంపూడి వెం కటేశ్వర్లు చల్ల మల్లయ్య,ధరావత్ లాలు, పల్లె వెంకట్రా ములు,పల్లె నాగేశ్వరరావు, పల్లంకొండ బ్రహ్మం,జాటోత్ రామా నాయ క్, అంబడిపూడి వెంకన్న, అంబడిపూడి వెంకటేశ్వర్లు,నాగండ్ల జగ్గయ్య,బి.నాగరా జు,పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదండీ..పరిస్థితి! ఆశ బారెడు..ఆస్తి మూరెడు.

**ఏన్కూరు,డిసెంబర్ 08, ప్రభాత వార్త**

:చేతుల ఐదు పైసలు లేవు..సర్పంచ్ ఎలక్షన్ లు రానే వచ్చే..పంట ఇంటికి వ చ్చే సమయంలో చెడగొట్టిన వానతో పంట దిగుబడి తగ్గింది.ఉన్న కాస్త పం టను అమ్ముదామంటే కొనుగోలు కేంద్రాలలో..అధికారులు కొంటలే..ఎలక్షన్లో పోటీ చేద్దామంటే పైసలు కావాలి..దీంతో సర్పంచ్ గా పోటీ చేసేందుకు అభ్య ర్థులు డబ్బులు కోసం బయట అసామీల దగ్గరికి లైన్ కడుతుండ్రు..నూటికి రెండు రూపాయలు..లేదా మూడు రూపాయలు వడ్డీ అయినా సరే.. వద్దు.. పంటలు చేతికి రాగానే అమ్మగానే కట్టేస్తా అని ఒప్పందం చేసుకుంటున్నారని తెలుస్తోంది.ఆఖరికి ఇంట్లో ఉన్న బంగారం అమ్మి పోటీ చేద్దామంటే..ఇంట్లో పెండ్లాంతో లొల్లి..ఆఖరికి ఎకరం పొలం అమ్ముదామంటే కొనేవారు తుట్టికి పావు చేరు అడుగుతుండ్రు..ఇక నామినేషన్ వేసిన కొందరు మరి ఇబ్బంది పడుతున్నారు.పోటీలో ఉన్నట్లు అందరికీ తెలిస్తే..పైసలు పుట్టక..వెనక్కి త గ్గితే విలువ ఉండదని చుట్టుపక్కల వారి గోల.దీంతో రాత్రులలో నిద్ర పట్టడం లేదని పలువురు అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు.ఇలా ఉంది గ్రామాల లో పలువురు అభ్యర్థుల పరిస్థితి.

## పొంగులేటి సహకారంతో బాధిత మహిళకు 5 లక్షల ఎల్ఓసి

**కారేపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త**

సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ లింగం బంజర కు చెందిన నజీమా షేక్ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఆమె వై ద్యం కోసం రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఐదు లక్షల రూపాయలు కు సంబంధించి ఎల్ఓసిని సోమవారం అందజేశారు. బాధితురాలు బోన్ వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స కోసం స్థానిక నాయకులు షేక్ సైదులు సహకారంతో మంత్రి పొంగిలేటికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఎల్ వో సి ఇప్పిచ్చినందుకుగాను బాధిత కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ శాసనసభ్యులు పొట్టపింజర హుస్సేనయ్య మనుమడు

నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ పొట్టపింజర హుస్సేనయ్య మనుమడు పొట్టపింజర హుస్సేన్ సోమవారం బోదులబండ



గ్రామం నందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పొట్టపింజర హుస్సేన్ కుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నేలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మీసా ముత్తయ్య పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పొట్ట పింజర హుస్సేన్ కు గ్రామ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోదులబండ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మీసా నాగేశ్వరరావు, బోదులబండ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కట్టెకోల నాగార్జున, టిడిపి, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముజ్జుగూడెం సంఘటన బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం సంబంధం లేదు

### అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్పిత కథ

నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రధాతవార్త:

ముజ్జుగూడెం సంఘటన బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. ఇది అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్పించిన కట్టుకథని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ



ముజ్జుగూడెం పంచాయితీలో ఏకంగా బూత్ క్యాప్చరింగ్ చేసి రిగ్గింగులు చేయాలనే దుష్ట పన్నాగాలు కొందరు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రశాంతమైన పల్లెలో అలజడులను సృష్టించేందుకు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలకు పోలీసులు చెక్ పెట్టాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కో లేకనే కొందరు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్రయత్నాలకు ఒడికట్టారని ఆయన ఆరోపించారు. నేలకొండపల్లి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల ఆగడాలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. పక్క గ్రామం నాయకుల పెత్తనాలు, అక్కడి విష సంస్కృతిని ముజ్జుగూడెం గ్రామానికి ఎందుకు అంటిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ముజ్జుగూడెం గ్రామంలోఇలాంటి వ్యవహారాలు జరుగుతాయనే ముందుగానే ఊహించి గతంలోనే ఖమ్మం సిపికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అల్లర్లు సృష్టించే అధికార పార్టీ నాయకుల ప్రయత్నాలు తిప్పికొట్టి, ప్రతిపక్ష పార్టీల నాయకుల పై పోలీస్ కేసులు పెట్టే ప్రయత్నంను వెంటనే మానుకోవాలి ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుడా... ఫీల్డ్ అసిస్టెంటా..??

**గ్రామ సర్పంచ్, 4వ వార్డు సభ్యుడి డోర్ పోస్టర్ పై ప్రచురణకర్తగా పేరు నమోదు**

**ప్రభుత్వ సెక్టార్లో పనిచేస్తూ రాజకీయ ప్రచారం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను తక్షణమే తొలగించాలంటున్న ప్రజలు**

**ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావుపై ఎంపీడీవో, ఏపీవో, తహసీల్దారులకు ఫిర్యాదు**

కూసుమంచి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) :

మండలంలోని తురకగూడెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వసుకుల రామారావు గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓ రాజకీయ పార్టీ తరఫున ప్రచారం చేస్తూ ఇంకా కాస్త ముందుకెళ్తూ తన పేరును గ్రామ సర్పంచ్, నాలుగో వార్డు సభ్యుల డోర్






పోస్టర్ పై ప్రచురణకర్తగా సైతం పేరుతో డోర్ పోస్టర్లు అంటించడం తుర్కగూడెం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఏ రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రభుత్వ సెక్టార్ లో ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగంచేస్తున్న రామారావు ఓ రాజకీయ పార్టీ తరఫున పనిచేయటమేమిటని అనేకమంది ప్రజల్లో నుండి విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం పలువురు గ్రామస్తులు ఫీల్డ్ అసిస్టెంట్ రామారావును తొలగించాలని లేదా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతను ఫీల్డ్ అసిస్టెంటా..? లేక రాజకీయ పార్టీ కార్యకర్తనా..?..ఏదో ఒకటి త్వరగా తేల్చాలని లేనిపక్షంలో తాము కూసుమంచి మండల కేంద్రంలో ఈ ఎన్నికలు ప్రారంభం కాకముందే వందలాదిమందితో కదిలి ఆందోళన చేస్తామని కూసుమంచి తహసీల్దార్, ఎంపీడీవో, ఏపీఓ లకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఏం చర్య తీసుకుంటారో తెలుసుకున్న అనంతరం తురకగూడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా.జాన్మిల్టన్ అధ్యక్షతన అధితి ఉపన్యాసం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ కేడీసీ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ డా.భూక్య శ్రీనివాస్ హాజరై ఫోనిస్టిక్స్ పై అతిధోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ అతిధోపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంగ్లీష్ డిపార్టుమెంట్ అధ్యాపకులు గోపయ్య, శ్రీనివాసరెడ్డి, లక్ష్మయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరు సహకరించాలి

### ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి వెల్లడి

నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రధాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరు సహకరించాలని ఖమ్మం రూరల్ ఏసీపి తిరుపతిరెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, అన్నింటినీ స్పోర్టివ్ గా తీసుకోవాలని ఆయన చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారానికి పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆయన చెప్పారు. ఇచ్చిన అనుమతి అతిక్రమించి చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, కూసుమంచి సీఐ సంజీవ్, స్థానిక ఎస్సై పి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## పునర్వసు నక్షత్రం సందర్భంగా ఘనంగా పర్ణశాల రామయ్య కళ్యాణం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

శ్రీసీతారామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ తరుణంలో అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారికి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ,



పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కే.కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడి మహోత్సవం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీ నగరంలో శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం ఘనంగా జరిగింది. గోసల వెంకటేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో 20మంది స్వాములకు ఇరుముడి కట్టె కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పలువురు స్వాములు ఇరుముడి సమర్పించడానికి శబరిమలకు పయనమయ్యారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తా

## నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడి

*నేలకొండపల్లి డిసెంబర్ 8 (ప్రభాతవార్త):*

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతోరాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తానని నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆదివారం ఖమ్మం వాసవి గార్డెన్స్ లో జరిగిన



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా కాన్ఫరెన్స్ జయ వెంకటేశ్వర వైభవం నందు నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావుకు సూపర్ బెస్ట్ ప్రెసిడెంట్, సూపర్ బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డులను వాసవి క్లబ్స్ జిల్లా గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు అందజేశారు. పలు అవార్డులను అందుకున్న డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావును ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, ఇంటర్నేషనల్ ఆఫీసర్స్, జిల్లా కార్యవర్గం సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఆఫీసర్స్ రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, తెల్లాకుల అశోక్ , జయశ్రీ, కొత్తా కరుణ, దోసపాటి ఉషారాణి, కురువెళ్ల స్వాతి వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రమణ్యం, యర్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ నవీన్ కు జాతీయ స్థాయి బహుమతి, గోల్డ్ మెడల్ లభ్యం

*నేలకొండపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):*

ఆచార్లగూడెం గ్రామంకు చెందిన ఫోటోగ్రాఫర్ అమరబోయిన నవీన్ (డివోపి)కు జాతీయ స్థాయిలో జరిగిన ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రథమ బహుమతితో పాటు గోల్డ్ మెడల్ దక్కింది. మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రఫీ వివిడ్ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానా శైలి మీద "మదర్ అండ్ చైల్డ్ " ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్అమరబోయి నవీన్ (డివోపి) జాతీయ స్థాయి మొదటి బహుమతి సాధించారు. ఫోటోగ్రాఫర్ అమరబోయిన నవీన్ కు నిర్వాహకులు మెమెంటో, గోల్డ్ మెడల్ అందజేశారు. ఈ పోటీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా ఫోటోగ్రాఫర్ లు పాల్గొన్నారు. ఇందులో దిగ్గజ ఫోటోగ్రాఫర్లతో పోటీ పడిన అమరబోయిన నవీన్ కు జాతీయ స్థాయి బహుమతి లభించడం విశేషం. గతంలో కూడా జాతీయ స్థాయి పోటీల్లో అమరబోయిన నవీన్ నగదు పురస్కారాలు గెలుచుకున్నారు. ఫోటోగ్రాఫర్ అమరబోయిన నవీన్ కు జాతీయ స్థాయి గుర్తింపుతో పాటు గోల్డ్ మెడల్ బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్ లు, వీడియోగ్రాఫర్ లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.






# ముజ్జుగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిపై దాడి..!

## రాళ్ల తో దాడి...కర్రలతో హత్యాయత్నం

## ముజ్జుగూడెంలో ఉద్రిక్త టెన్షన్...టెన్షన్....

*నేలకొండపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):*

పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించేందుకు బీఆర్ఎస్ కవ్వింపు చర్యలకు పాల్పడుతుంది. ఏకంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇంటి పై దాడి చేసి హత్యాయత్నం కు పాల్పడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యంకు పాల్పడ్డారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఓటర్లు, ప్రజలు టెన్షన్... టెన్షన్ తో గడుపుతున్నారు.రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో గల ముజ్జుగూడెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యంకు పాల్పడ్డారు. పంచాయతీ సర్పంచ్ ఎస్సీ మహిళకు రిజర్వేషన్ చేశారు. కాంగ్రెస్ తరుపున బొడ్డు రేణుక బరిలో నిలిచారు.





నామినేషన్ వేసిన రోజు నుంచి స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఘర్షణ వాతావరణంను సృష్టిస్తున్నారు. అభ్యర్థి ఇంటి వద్దకు వెళ్లి లైట్లు బంద్ చేయటం, ఈలలు వేస్తూ కేరింతలు కొడుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయం పై గత రెండు రోజుల క్రితం స్థానిక కాంగ్రెస్ నాయకులు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడ చేశారు. కానీ పట్టించుకోకపోవటంతో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం మరింత పెరిగింది. సోమవారం తెల్లవారు జామున అభ్యర్థి ఇంటి పై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారు. ఇంటి పై రాళ్ల వర్షం కురిపించారు. హత్య చేసేందుకు కర్రలు చేత పట్టుకుని వచ్చి హల్చల్ చేశారు. భయంతో అభ్యర్థి కుటుంబం ఇంట్లో తలుపులు తీయకుండా భయంతో బిక్కుబిక్కుమంటూ గడిపారు. గ్రామంలో విషయం తెలుసుకుని పెద్ద ఎత్తున అభ్యర్థి ఇంటికి చేరుకున్నారు. దీంతో ముజ్జుగూడెం గ్రామంలోఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సమస్యాత్మక గ్రామంగా ఉన్న ముజ్జుగూడెం లో మళ్లీ గతం పునారావృతం అవుతుందా అనే విధంగా చర్చించుకుంటున్నారు. మొత్తం ప్రజలు, ఓటర్లు టెన్షన్...టెన్షన్ గా ఉన్నారు. ఈ దాడి విషయమై కాంగ్రెస్ అభ్యర్థి రేణుక స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా తనిఖీ లు చేశారు. పోలీసులు క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. భాదితురాలి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు రేణుక మాట్లాడుతూ నామినేషన్ వేసిన రోజు నుంచి గొడవలకు కాలు దువ్వుతున్నారని ఆరోపించారు. తాము తలుపు తెరిచి ఉంటే కుటుంబం మొత్తంను చంపేందుకు కర్రలు, రాళ్లు పట్టుకుని వచ్చారని అన్నారు. ఎన్నికలలో పోటీ చేయటం నేరమా అని ప్రశ్నించారు. తమ కుటుంబం పై దాడికి యత్నించిన వారి పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ చర్యను పలు దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించండి..

## ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి

*కూసుమంచి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) :*

ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేందుకు నాయకులు, అభ్యర్థులు సహకరించాలని ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి కోరారు. సోమవారం మండలకేంద్రంలో పలు రాజకీయ నాయకులు, పోటీలో నిలిచిన అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఇందుకు పోటీ చేసే అభ్యర్థులే బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల నిబంధనలకు లోబడి, అధికారులు పోలీసు వ్యవస్థ పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో పోలీస్ శాఖ సమావేశాలు ఏర్పాటు చేసిందని, ఎన్నికల్లో ఓటమి గెలుపులు సహజం, ఒకసారి ఓడిన వ్యక్తి మరోసారి గెలిచిన సందర్భాలు చాలా ఉన్నాయి, గెలిచిన వ్యక్తి మళ్లీ ఓడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ..ఇప్పటికే గ్రామాల్లో బైండోవర్ కేసులు జరిగాయని, కావాలని గొడవలు సృష్టించిన ప్రేరేపించిన సహించేది లేదని, ఎన్నికలు ప్రతి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ..పోటీ అనేది కేవలం ఎన్నికల వరకే అన్నారు. గెలుపు, ఓటములు సహజం. ఘర్షణలకు గొడవలకు తావు ఇవ్వకుండా ఎన్నికలకు సహకరించాలని కోరారు. పోలింగ్ బూతుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, మండలంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న గ్రామపంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.






# చలి ప్రభావం నుండి నారుమళ్లను సంరక్షించుకోవాలి

## కూసుమంచి మండల ఏవో రామడుగు వాణి

*కూసుమంచి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) :*

చలి ప్రభావంనుంచి రైతులు యాసంగి వరి నారుమళ్లను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి కోరారు. సోమవారం గట్టుసింగారం గ్రామంలో వరి నారుమళ్లను ఆమె సందర్శించి రైతులకు పలు సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. యాసంగిలో చలి ప్రభావం వలన నారుమడులలో నారు సరిగా ఎదగకపోవడం ఆకులు పసుపు ఎరుపు రంగుకు మారడం, అక్కడక్కడ నారు చనిపోవడం వంటివి జరుగుతుంటాయని, కావున రైతులు యాసంగిలో కొన్ని మెలకువలను పాటించి నారుమడిని సంరక్షి ంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో నారుమడిలోని నీటిని తీసేసి ఉదయం వెచ్చని నీటిని పెడుతుండాలని, చలితీవ్రత అధికంగా ఉన్న రోజుల్లో నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలను అమర్చి పలుచటి ప్లాస్టిక్ షీట్ ను లేదా కల్లాలపై కప్పే పట్టాలను కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలని సూచించారు. యాసంగిలో జింకు లోపం కూడా ఉండే అవకాశం ఉన్నందున జింకు సల్ఫేటు లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని, నారుమడి ఆరోగ్యంగా పెరగడానికి యూరియ వాడేటప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బెండజం, మాన్కోజెబ్ మందులు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా కాండం తొలిచే పురుగు బారిన పడకుండా ఉండడానికి ఎకరానికి సరిపడా నారుమడికి ఒక కిలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు తప్పనిసరిగా వినియోగించాలని, మరల నాట్లు వేసిన 15 నుండి 20 రోజుల సమయంలో ఎకరానికి 10 కేజీల చొప్పున కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను తప్పనిసరిగా వాడటం వల్ల కాండం తొలిచుపురుగును సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. చలి తీవ్రత అధికమైనప్పుడు అగ్గి తెగులు ఆశించే అవకాశం కూడా ఉన్నందున ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజోల్ మందును లీటర్ నీటికి 0.6 గ్రాములను కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ విధమైన సస్యరక్షణ చర్యలను పాటించడం వల్ల చలి తీవ్రత నుండి వరి నారుమడిని సంరక్షి ంచుకోవచ్చని రైతులకు తెలియజేశారు. అనంతరం పెసర విత్తనాలను చల్లుతున్న వ్యవసాయ క్షేత్రాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ, రైతులు పాల్గొన్నారు.



# పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ**

**గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి**

**గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం వాతావరణం కాలుష్యం నివారణ జాగ్రతలు చేపట్టాలి**

**ఖమ్మం ఇండస్ట్రియల్ కాలనీలోని గ్రానైట్ యూనిట్లను సందర్శించి సమస్యలు పరిశీలించి, అవసరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 8(ప్రభాతవార్త)**

గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, త్వరలోనే పరిశ్రమ ప్రతినిధులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక ఖానాపురం లోని ఇండస్ట్రియల్ కాలనీ గ్రానైట్ పారిశ్రామిక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించి పరిశ్రమల స్థితిగతులను, పరిస్థితులను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. పలు గ్రానైట్ యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తి, ప్రాసెసింగ్ పనులపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ నిర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు, కార్మికులతో కలెక్టర్ సంభాషిస్తూ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. విద్యుత్ ఛార్జీలు, ఎగుమతి సమస్యలు, మార్కెట్ డిమాండ్ తగ్గుదల, ముడి సామగ్రి రవాణా వ్యయాల పెరుగుదల వంటి పలు అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న గ్రానైట్ పరిశ్రమకు పునరుద్ధరణ మార్గాలు చూపించే దిశగా ప్రభుత్వం తరుపున అభివృద్ధికి ముందడుగు వేస్తున్నామన్నారు. పరిశ్రమల విస్తరింపు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, మోళక సదుపాయాలు, భద్రతా చర్యలను అవసరమైన సహకారం అందించడానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పరిశ్రమల్లో నైపుణ్య అభివృద్ధి, ఉత్పత్తి ప్రమాణాల మెరుగుదల, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ జిల్లాలో వేలాది మంది కుటుంబాల జీవన ఆధారమని, పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. పరిశ్రమ బలోపేతం ద్వారా జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.ఖమ్మం అభివృద్ధి కోసం గ్రానైట్ పరిశ్రమల పురోగతి అత్యవసరమని, ఈ ప్రాంత యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రతిష్టాత్మకంగా ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు.

చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మోళిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రానైట్ యాజమాన్యం వాతావరణం కాలుష్య నివారణకు ఆదేశాలను పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాగ్రతలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు శాఖ జనరల్ మేనేజర్ సీతారాం నాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, టిజి ఐఐసి డిఈ స్మరత్ చంద్ర, జెఈ శివకుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ఈనెల 11,14,17 తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి.(కొణిజర్ల,రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం )అదేవిదంగా డిసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి.(కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి,ముదిగొండ, నేలకొండపల్లి,తిరుమలాయపాలెం)డిసెంబర్ 17 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి.(ఏన్కూరు, కల్లూరు,పెనుబల్లి, సత్తుపల్లి,తల్లాడ,వేంసూర్,సింగరేణి)అదేవిదంగా అయా తేదీలలో ఆయా మండలల్లో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

# శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అలజడి సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు**

**డి.ఎస్.పి సతీష్ కుమార్**



**బూర్గంపహాడ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

ఈనెల 11వ తేదీన జరగనున్న స్థానిక ఎన్నికల్లో శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డి.ఎస్.పి సతీష్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల తో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని 5 గంటల తరువాత నుండి ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే సమయంలో సెల్ ఫోన్ వాటర్ బాటిల్ లాంటివి తీసుకెళ్లరాదని తెలియజేశారు. 100 మీటర్ల పరిధిలో కి అనుమతి లేని వ్యక్తులకు ప్రవేశం లేదని తెలియజేశారు. శాంతియుద్ధ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని అలజడి సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా ఘర్షణలకు దిగుతున్నట్లు అనిపిస్తే 100 కి లేదా స్థానిక ఎస్సై పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో కూడా ఎన్నికల కోడ్ ప్రకారం కేసు నమోదు అయితే పాత కేసులు ఉన్న వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం లేదా బైండోవర్ చేయడం జరుగుతుందని సూచించారు. ఎటువంటి గొడవలకు అవకాశం ఇవ్వకుండా స్థానిక ఎన్నికలను సోదరభావంతో నిర్వహించుకోవాలని కోరారు. అంతకుముందు తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి లు మాట్లాడుతూ 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి అదే పోలింగ్ కేంద్రంలో కౌంటింగ్ నిర్వహిస్తామని సాయంత్రం 5 గంటల లోపు పూర్తిస్థాయి ఫలితాలు ఆయా కేంద్రాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలలో వెల్లడిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క ఓటర్ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ ఐడి లేదా బిఎల్వోలు అందించిన ఓటర్ స్లిప్పులను తీసుకెళ్లాలని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు అధికారులు 100 మీటర్ల పరిధిలో నుంచి సంబంధిత బి ఎల్ ఓ లు సహకారంతో వీల్ చైర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధికారులకు బదిలీ ఉంటుంది గ్రామస్తులు ఎప్పటికీ గ్రామంలోనే ఉండాలి ఈ విషయాన్ని గ్రహించి స్నేహపూర్వకంగా ఎన్నికలు నిర్వహించేలా అధికారులకు సహకరించాలని కోరారు. ఘర్షణలకు పాల్పడిన వారిపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేస్తారనేది విషయాన్ని మరచిపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మేడాప్రసాద్, అదనపు ఎస్సై నాగబిక్షం, ట్రైన్ ఎస్సై ,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఇంక్లూజివ్ టీచర్‌గా దుమ్ముగూడెం ఐ.ఈ.ఆర్.పి సతీష్

*దుమ్ముగూడెం,(ప్రభాతవార్త) :*

డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఐ డి ఓ సి పాల్వంచ కలెక్టరేట్ కార్యాలయం లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలలో దుమ్ముగూడెం మరియు చర్ల మండలాల్లో నాన్ భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులను విద్యావంతులుగా తీర్చి దిద్దుతున్న దుమ్ముగూడెం మండల ఐ.ఈ.ఆర్పి టీచర్ సతీష్ ను ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా స్థాయి ఉత్తమ ఇంక్లూజివ్ టీచర్ అవార్డును జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ల చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.... దివ్యాంగుల చిన్నారులకు నేను అందిస్తున్న సేవలకు గాను నన్ను ఉత్తమ ఐ ఈ ఆర్ పి గా ఎంపిక చేసినటువంటి ఐ ఈ కోఆర్డినేటర్ సైదులు, విద్యాశాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## విజయవంతంగా ముగిసిన శిక్షణా తరగతులు...

**లేబర్ కోడ్స్, సీఎంపీఎఫ్, బొగ్గు ఉత్పత్తి, కార్మికుల భవిష్యత్తుపై శిక్షణ**

**పాల్గొన్న అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ నాయకులు...**

*కొత్తగూడెం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):*

అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్, సీఎంపీఎఫ్, కోల్ ఇండియా-సింగరేణి సంస్థల్లోని కార్మికుల సంక్షేమం, భద్రత, భవిష్యత్ అవకాశాలు తదితర అంశాలపై మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు ఈనెల 6 నుండి 8 వరకు బి ఎం ఎస్ జాతీయ నాయకులు కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి మార్గదర్శకంలో డాక్టర్ హెగ్డే వార్ స్మృతి భవన్ నాగపూర్ లో జరిగాయి. ఈ శిక్షణా తరగతుల్లో నాగపూర్ డిప్యూటీ సిఎల్సి శోభ, రిటైర్డ్ సీఎంపీఎఫ్ జాతీయ కమిషనర్ బాలకృష్ణ పాండే, రిటైర్డ్ కోల్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున



ప్రసాద్, బీసీ జాతీయ కమిషన్ చైర్మన్ హంసరాజు గంగరాజు తదితరులు ప్యాక్టరీగా పాల్గొని కార్మికులకు అవసరమైన అనేక ముఖ్య విషయాలను వివరించారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి ప్రాంతాల నుండి ఏబీకేఎంఎస్ - బీఎంఎస్ పదాధికారులు, అనుబంధ యూనియన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వెల్ఫేర్-సేఫ్టీ- జేబీసీసీఐ స్టాండింగ్ కమిటీ , ఇతర బోర్డుల సభ్యులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. కొత్త చట్టాల ప్రకారం కార్మికులు రోజుకు 8 గంటలు, వారానికి 48 గంటలు మాత్రమే పనిచేయాలి,ఇంటి నుండి డ్యూటీకి బయలుదేరిన సమయం నుంచి తిరిగి ఇంటికి చేరుకునే వరకు జరిగే ప్రమాదం కూడా ఆన్‌డ్యూటీ ప్రమాదంగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్, టీఎస్ పవన్ కుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు యాదగిరి, సత్తయ్య, వై. సారంగపాణి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 139మంది బైండోవర్

*దుమ్ముగూడెం,(ప్రభాతవార్త) :*

దుమ్ముగూడెం మండలంలో సోమవారం వరకు 139 మందిని బైండోవర్ చేసినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్,ఎంసీసీ టీం నోడల్ ఆఫీసర్ మామిడి అశోక్‌కుమార్ విలేకర్లకు తెలిపారు. ఈ నెల 11వ తేదీన దుమ్ముగూడెం మండలంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికలలో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులకు ప్రచారం నిమిత్తం 30 వాహనాలకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో 5 జోన్, 13 రూట్లు విధిం చామని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భాగం నారాయణ మృతికి ఎమ్మెల్యే నివాళి...

*కొత్తగూడెం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):*

సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం గ్రామంలో అనారోగ్య కారణంగా భాగం నారాయణ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయనకు నలుగురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు భాగం అప్పారావు,



భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు, భాగం కృష్ణ ఉన్నారు. భాగం నారాయణ గొప్ప క్రీడాకారుడు, ఇంటర్నేషనల్ లెవెల్ అథ్లెటిక్ కాంపిటీషన్ నందు చైనా దేశం లో జరిగిన వాకింగ్ పోటీ లో రెండోవ స్థానం సాధించి భారత దేశం కి మంచి పేరు తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆయన మృతదేహానికి పార్టీ కండువకప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్ సిపిఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్ ఉన్నారు.

## వినోబానగర్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

*జూలూరుపాడు, (ప్రభాతవార్త, డిసెంబర్ 8):*

గ్రామపంచాయతీల ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి సరిహద్దు మండల



పరిధిలోని వినోబానగర్ గ్రామం వద్ద తల్లాడ కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన సోమవారం చెక్ పోస్ట్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. చెక్ పోస్ట్ వద్ద నిరంతరం రాకపోకలు సాగించే వాహనాలపై దృష్టి సారించి అధికారులు తనిఖీ చేయనున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులను తీసుకొని వెళ్లే వారి పట్ల యంత్రాంగం ప్రత్యేక నిఘా పెట్టనుంది. ఇందులో భాగంగానే వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎన్నికల అధికారి అజయ్, జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, మండల పంచాయతీల అధికారి తులసీరామ్, రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దేశ్ పాండే పలు శాఖల సిబ్బంది ఉన్నారు.

## శోకసంద్రంలో పొలంపల్లి కుటుంబం...

*జమ్మికుంట/హుజూరాబాద్, (ప్రభాత వార్త):*

హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డికి తీరని లోటు ఏర్పడింది. శ్రీనివాస్ రెడ్డి తల్లి సమ్మక్క (80), గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో ఆమె మరణించడంతో గ్రామంలో ముఖ్యంగా పొలంపల్లి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చెల్పూర్ గ్రామానికి చేరుకొని శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి, సమ్మక్క భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ బాబు శ్రీనివాస్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమ్మక్క మృతికి గల కారణాలను, చివరి రోజుల్లో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క చేసిన సేవలను, ఆమె కుటుంబానికి అందించిన తోడ్పాటును స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ సమ్మక్క మరణం పొలంపల్లి కుటుంబానికి తీరని లోటు అని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని కోరుకుంటున్నాను అంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు...

*వీణవంక, (ప్రభాత వార్త):*

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామం మీదుగా మండలములోని




పోతిరెడ్డిపల్లి, కొండపాక ఇసుక రీచ్ ల నుండి లారీల ద్వారా సరఫరా జరుగుతుందని, లారీల ద్వారా విపరీతమైన దుమ్ము, దూళీ లేచి ఇండ్లల్లోకి ప్రవేశించడముతో మేము కనీసం శ్వాస తీసుకునే పరిస్థితి లేదని ఆగ్రహించిన గ్రామస్థులు లారీలను అడ్డుకోవడంతో ఎక్కడి లారీలు అక్కడే నిలవడంతో సమాచారం అందుకొన్న ఏఎస్ఐ వెంకట రెడ్డి సంఘటన స్థలానికి వారిని వారింప చేసి నీటిని స్ప్రే చేయిస్తామని చెప్పి వారికి హామీ ఇవ్వడంతో ధర్నా ను విరమించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు...

*వీణవంక, (ప్రభాత వార్త):*

సర్పంచ్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ కి ఒక్కొక్కరు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, రెండు సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపెట్టిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్



నాయకత్వాన్ని బలపరుస్తూ సోమవారం మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి పల్లె రాజమల్లు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్, దళిత సంఘాల నాయకుడు జీడి సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు, కుల సంఘాల నేతలు, పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు రాగా నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, విజయపాల్ రెడ్డి, సదాశివ రెడ్డి, వడ్డే పల్లి రాజగోపాల్, రాజేందర్ రెడ్డి, బావు ఐలయ్య, గట్టయ్య, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన

*వీణవంక, (ప్రభాత వార్త):*

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు గురించి, వాటి నుండి ఎలా తప్పించుకోవాలి, గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతతో పాటు వ్యక్తిగత సమాచారను సామాజిక మాధ్యమంలో ఉంచకూడ దని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఒకవేళ ఎవరినైనా సైబర్ మోసానికి గురి చేసినట్లయితే గంట వ్యవధి లోపల 1930 కి కాల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

